



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :103 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం18 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :103 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 18 DECEMBER 2024 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*




# యువ వైద్యులు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలందించాలి

- ఏపీలో ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన
- రాష్ట్రపతి ముర్ముకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ స్వాగతం
- మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి
- 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం
- ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయల్దేరిన రాష్ట్రపతి



**పెన్ పవర్ డెస్క్:**యువ వైద్యులు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలందించాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సూచించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ముర్ముకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా పలువురు స్వాగతం పలికారు. అనంతరం ఎయిమ్స్‌కు చేరుకున్న రాష్ట్రపతి.. మొదటి బ్యాచ్‌గా వైద్య విద్య పూర్తి చేసుకున్న 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. "వైద్య వృత్తిని ఎంచుకోవడం ద్వారా విద్యార్థులు మానవత్వంతో సేవ చేసే దారిని ఎంచుకున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి.. వారి ఆరోగ్యం మెరుగుపరిచే అమూల్యమైన అవకాశం మీకు వస్తుంది. మీలాంటి యువ వైద్యులు.. గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేకించి మీలాంటి యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలి. ఈ దశలో మీరు చిత్తశుద్ధితో పనిచేసి.. దేశ ఆరోగ్యాభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆశిస్తున్నా" అని రాష్ట్రపతి అన్నాం

### ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం: చంద్రబాబు

మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అత్యాధునిక సేలందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్ దేశంలో మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. మంగళగిరి ఎయిమ్స్ కోసం మరో 10 ఎకరాల స్థలం కేటాయిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు లోకేశ్, సత్యకుమార్ పాల్గొన్నారు.

## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

- 4 రోజుల పాటు కొనసాగనున్న భువనేశ్వరి పర్యటన
- 4 మండలాల్లో వివిధ వర్గాలను కలవనున్న సీఎం చంద్రబాబు అర్ధాంగి
- డీఎస్సీ అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అర్ధాంగి నారా భువనేశ్వరి ఎల్లుండి (డిసెంబరు 19) నుంచి కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. భువనేశ్వరి 4 రోజుల పాటు 4 మండలాల్లో పర్యటించనున్నారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ముఖ్యంగా, డీఎస్సీ అభ్యర్థులతో

వివరాలు 2లో..

## టీడీపీలో చేరనున్న మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని




- ఉదయం 11 గంటలకు టీడీపీలో చేరుతున్న ఆళ్ల నాని
- ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించిన ఎమ్మెల్యే బడేటి చంటి
- వైసీపీ నేతలు టీడీపీ వైపు చూస్తున్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..

## లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు..

### ప్రవేశపెట్టిన ప్రధాని మోదీ సర్కారు




- సభలో ప్రవేశపెట్టిన న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్
- 129వ రాజ్యాంగ సవరణ బిల్లుగా ప్రతిపాదించిన కేంద్రం
- తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు

**పెన్ పవర్ డెస్క్:** దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతున్న జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ఈ బిల్లును ఇవాళ (మంగళవారం) లోక్‌సభలో ప్రవేశపెట్టారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు ఉద్దేశించిన

వివరాలు 2లో..

## ఓటర్లు ప్రతి ఏడాది ఏదో ఎన్నిక కోసం పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదు

- జమిలి ఎన్నికలు దేశాభివృద్ధికి దోహదపడతాయన్న కోవింద్
- ఓట్ల కోసం ప్రతి ఏడాది నేతలు రావడం పట్ల ప్రజలు విసిగిపోయారని వ్యాఖ్య
- జమిలి వల్ల జీడీపీ అదనంగా 1.5 శాతం పెరుగుతుందని జోస్యం



వివరాలు 2లో..

## మరో గోడౌన్ పై అనుమానం ఉంది



- మరో గోడౌన్ లో కూడా తనిఖీలు చేస్తామన్న మనోహర్
- ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపాటు
- తప్పు చేసిన వాళ్లు చట్టం నుంచి తప్పించుకోలేరని వ్యాఖ్య

వివరాలు 2లో..

## లగచర్ల రైతులకు సంఘీభావంగా.. చేతులకు బేడీలతో అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు!

**పెన్ పవర్ డెస్క్:**లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. నల్ల రంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. "ఇదేమి రాజ్యం.. ఖాకీ రాజ్యం.. దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూటీ రాజ్యం, రైతులకు సంకెళ్లా సిగ్గు సిగ్గు" అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఈ వినూత్న నిరసన తాలూకు వీడియో ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది.



## విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి.. నా బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి

- లోకేశ్ ను కలిసిన శాంతి భర్త మోహన్
- తన భార్యను లోబరుచుకుని విజయసాయి భూములు కొల్లగొట్టారన్న మోహన్
- తన భార్యతో మగబిడ్డను కన్నారని ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన భార్యను లోబరుచుకుని విశాఖపట్నంలో రూ. 1,500 కోట్ల విలువైన భూ ములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యక లాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్

వివరాలు 2లో..



## వాలంటీర్ వ్యవస్థ లేకుండా చేశారు



- వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా జరిగిందన్న మల్లాది విష్ణు
- చంద్రబాబు 3 లక్షల మంది పెన్షన్లను తొలగించారని మండిపాటు
- పెన్షన్ల తొలగింపును వ్యతిరేకిస్తున్నామని వ్యాఖ్య

వివరాలు 2లో..

## మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ

- బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రిస్టియన్ల భద్రతపై ప్రియాంకగాంధీ ఆందోళన
- వారికి మద్దతుగా నిలవాలని స్లోగన్లు రాసి ఉన్న బ్యాగుతో పార్లమెంటుకు
- మొన్న 'పాలస్తీన్' అని రాసి ఉన్న బ్యాగుతో వచ్చిన ప్రియాంక

వివరాలు 2లో..



## జోగి రమేశ్ రాక గురించి తెలియదు... టీడీపీ కార్యకర్తలు నన్ను క్షమించాలి

- పార్టీ ప్రమేయం, తన ప్రమేయం లేకుండా ఈ పొరపాటు జరిగిందన్న మంత్రి
- గౌడ సంఘం నేతల్లో వైసీపీ సానుభూతిపరులు ఉండటంతో జోగి వచ్చి ఉంటాడని వెల్లడి
- ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉండడంతో ఆహ్వానపత్రికను పూర్తిగా గమనించలేదన్న మంత్రి
- చంద్రబాబు, లోకేశ్ తనకు చాలా గౌరవం ఇచ్చారని, దానిని నిలబెట్టుకుంటానన్న మంత్రి
- వైసీపీ తాను నుండి చించుకొని బయటకు వచ్చిన నన్ను టీడీపీ ఆదరించిందన్న పార్థసారథి
- టీడీపీ కార్యకర్తలు, నాయకుల కోసమే తాను అహర్నిశలు పని చేస్తున్నానని వ్యాఖ్య
- భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటానని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**బలహీనవర్గాల నాయకుడు, సా మాజిక న్యాయం కోసం పోరా డిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు బాధపడే సంఘటన జరిగిందని, ఈ విషయంలో కార్యకర్తలు తనను క్షమించాలని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు,

వివరాలు 2లో..



## పేర్ని నాని కుటుంబం మొత్తం పరారీలో ఉంది

- పేర్ని నాని 187 టన్నుల బియ్యం తినేశారన్న కొల్లు రవీంద్ర
- చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వ్యాఖ్య
- పేర్ని నాని గోడౌన్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టనున్న అధికారులు



**పెన్ పవర్ డెస్క్:** పేదలకు చేరాల్సిన బియ్యం బొక్కేసి నీతి కబుర్లు చెపుతున్నాడంటూ వైసీపీనేత, మాజీ మంత్రి పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. చట్ట ప్రకారం పేర్ని నానిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కోట్లు కురిపిస్తున్న కనిపించని కరెన్సీ

బిట్‌కాయిన్ రికార్డ్ ధరకు చేరింది. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో పెట్టుబడిదారులు ఆలోచన మారింది. ముఖ్యంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడినిచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. అలాగే తక్కువ సమయంలోనే అధిక లాభాలను పొందాలని కోరుకుంటున్నారు. పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ అధిక రాబడి కోరుకునే వారు ఎక్కువగా ఉన్నారు. ఇటీవల కాలంలో బిట్ కాయిన్‌లో పెట్టుబడి వారికి అధిక రాబడి వచ్చింది. డోనల్డ్ ట్రంప్ ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి ఈ క్రిప్టోకరెన్సీ ధర 50 శాతానికి పైగా పెరిగి గరిష్ఠ స్థాయిని తాకింది. క్రిప్టో కరెన్సీకి అమెరికాను రాజధానిగా చేస్తానని ట్రంప్ గతంలో ప్రకటించిన నేపథ్యంలో ఇంకా ఇది జోరందుకుంది. ఇక కొవిడ్ పరిణామాల ప్రారంభంలో 5 వేల డాలర్లుగా ఉన్న బిట్ కాయిన్ .. 2021 నవంబర్ నెలలో 69 వేల డాలర్ల స్థాయికి పెరిగింది. మళ్లీ భారీగా పడిపోయింది కూడా. ఇప్పుడు ట్రంప్ గెలవడంతో రికార్డు స్థాయికి చేరింది. 2009లో పరిచయమైన బిట్‌కాయిన్ ధర అప్పుడు జీరోగా ఉంది. 2011 ఫిబ్రవరిలో ఒక డాలరుకు చేరింది. ఇప్పుడు ప్రపంచంలోనే మోస్ట్ పాపులర్ క్రిప్టో కరెన్సీగా అవతరించింది. లక్ష డాలర్లకు సమీపంలోకి వచ్చింది. నవంబర్ 26న ఈ బిట్ కాయిన్ రేటు 93 వేల డాలర్లుగా ఉంది. ఈ లెక్కన ఉదాహరణకు 2011లో రూ. 100 ఇన్వెస్ట్ చేసినట్లయితే 2.22 బిట్‌కాయిన్స్ వచ్చేవి. అప్పట్లో ఒక డాలర్ ధర రూ. 45.50 గా ఉండేది. ఈ లెక్కన ఇప్పుడు ధర బిట్ కాయిన్ ధర రూ. 82 లక్షలపైనే ఉండగా.. 2.22 బిట్‌కాయిన్స్‌పై ఇది రూ. 1.65 కోట్లుగా ఉంది. అంటే 2011లో రూ. 100 పెట్టుబడిని రూ .1.65 కోట్లు చేసిందన్నమాట. ఇంకాస్త పెట్టుబడి అప్పట్లో ఎక్కువ పెడితే ఇంకా ఎక్కువ రిటర్న్స్ వచ్చేవని చెప్పొచ్చు. ఇది కేవలం ఎంత పెట్టుబడికి ఎంత రిటర్న్స్ వచ్చాయని తెలిపేందుకు ఉద్దేశించింది మాత్రమే. దీంట్లో పెట్టుబడులు పెట్టాలని మేం చెబుతున్నట్లు కాదు. దీని కోసం ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవాలి. భారత్‌లో క్రిప్టో కరెన్సీకి చట్టబద్ధత లేదు. ఇందులో వచ్చే లాభాలపై పన్ను కూడా భారీగానే ఉంటుంది. ఆర్బీఐ కూడా కొంతకాలంగా క్రిప్టో కరెన్సీపై కఠిన వైఖరి ప్రదర్శిస్తోంది. ఆసియా ట్రేడ్‌లో ఒక దశలో 1,06,000 డాలర్లకు(రూ. 90 లక్షలు) చేరిన బిట్‌కాయిన్ ధర తర్వాత 1,05,000 డాలర్లకు(సుమారు రూ. 89.10 లక్షలు) తగ్గింది. బిట్‌కాయిన్ ప్రపంచంలోని క్రిప్టోలన్నిటిలోనూ అత్యంత ఎక్కువ విలువ కలిగిన కరెన్సీ. క్రిప్టోకరెన్సీల విషయంలో బైడెన్ కంటే ట్రంప్ మరింత అనుకూలంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు. నవంబర్ 5, 2024న బిట్‌కాయిన్ ధర 67,800 డాలర్లు అంటే సుమారు రూ. 58 లక్షలు ఉంటే డిసెంబర్ 5 నాటికి బిట్‌కాయిన్ ధర 1,02,639 డాలర్లకు సుమారు రూ. 88 లక్షలకు చేరుకుంది. బిట్ కాయిన్ ధర మునుపెన్నడూ లేని విధంగా కేవలం ఒక నెలలో 51 శాతం జంప్ చేయడం ఆశ్చర్యపరిచిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో రాజకీయ, ఆర్థిక పరిణామాల నేపథ్యంలో బిట్ కాయిన్ ధర భారీగా పెరిగిందని పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఇటీవలి విజయం సాధించడంతో బిట్ కాయిన్స్‌లో పెట్టుబడికి ఇన్వెస్టర్లు ఎగబడ్డారు. ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రో క్రిప్టోగా విస్తృతం ప్రచారం చేయడంతో ట్రంప్ విజయంతో క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో కొత్త విశ్వాసాన్ని రేకెత్తించిందని వివరిస్తున్నారుఒ పెట్టుబడిదారుడు నవంబర్ 5న బిట్‌కాయిన్‌లో రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసి ఉంటే ప్రస్తుత పెరుగుదలతో రూ.1,51,712 చేరుకుంది. అంటే ఒక నెలలో లాభం రూ. 51,712గా ఉంది. అంటే నెలలోనే 51.7 శాతం రాబడి వచ్చింది. అలాగే రూ. 10 లక్షల పెట్టుబడిపై రూ. 5,17,120, రూ.50 లక్షల పెట్టుబడిపై లాభం రూ.25,85,600. బిట్ కాయిన్ పెరుగుదల అనేది ట్రంప్ ఎన్నికల విజయంతో ఆధారపడిం ఉందని నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ ఎన్నికతో బిట్ కాయిన్ అధిక లాభాలను అందించింది. క్రిప్టోకరెన్సీల కోసం అనుకూలమైన రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను ట్రంప్ గతంలో సూచించాడు. అందువల్ల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను పెంచింది. డిజిటల్ ఆస్తులలో సంస్థాగత పెట్టుబడిని ప్రోత్సహిస్తూ ట్రంప్ పరిపాలన వ్యాపార స్నేహపూర్వకంగా ఉంటుందని భావిస్తున్నారు. క్రిప్టో అనుకూల ప్రభుత్వం కఠినమైన నిబంధనలకు సంబంధించిన ఆందోళనలను తగ్గించి, మార్కెట్ సెంటిమెంట్‌ను పెంచుతుంది. క్రిప్టోకరెన్సీలకు ప్రపంచవ్యాప్త ఆమోదం పెరుగుతుండటంతో భారతీయ పెట్టుబడిదారులు బిట్‌కాయిన్‌ను ఎక్కువగా అన్వేషిస్తున్నారు. వాజిర్ ఎక్స్, కాయిన్ స్విచ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు తాజా ర్యాలీ మధ్య అధిక ట్రేడింగ్ వాల్యూమ్‌లను నివేదించాయి. అయితే భారతదేశంలో నియంత్రణ అనిశ్చితి ఆందోళనకరంగానే ఉందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. దేశంలోని వ్యూహాత్మక చమురు నిల్వల తరహాలోనే డిజిటల్ కరెన్సీ జాతీయ నిల్వలను సృష్టించడాన్ని పరిశీలిస్తున్నట్లుగా గురువారం ట్రంప్ పునరుద్ఘాటించారు. ఆ ప్రకటన తరువాత బిట్‌కాయిన్ ధర పరుగులు తీసింది. 'అమెరికా ఎన్నికల నాటి నుంచి బిట్‌కాయిన్ ర్యాలీ ఊపందుకుంది' అని బీబీసీతో ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ ఎక్స్ఎమ్. కామ్‌కు చెందిన పీటర్ మెక్‌గుయిర్ చెప్పారు. 'ఈ ఏడాది చివరికల్లా బిట్‌కాయిన్ 1,20,000 డాలర్లు (రూ. కోటి), వచ్చే ఏడాది మధ్యలో 1,50,000 డాలర్లు (సుమారు రూ. 1.27 కోట్లు) దాటుతుందని చాలామంది ఇన్వెస్టర్లు భావిస్తున్నారు" అని ఆయన తెలిపారు. అమెరికా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్రిప్టోకరెన్సీ సలహాదారుగా సిలికాన్ వ్యాలీ ఎంటర్‌ప్రెన్యూర్ డేవిడ్ సాక్స్ పేరును ఈ నెల మొదట్లో ట్రంప్ ప్రకటించారు. డేవిడ్ సాక్స్ గతంలో పేపాల్ (ఖఔఎఖఔశ్రీ) సంస్థ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. ట్రంప్ అడ్వైజర్ ఎలాన్ మస్క్‌కు ఆయన సన్నిహితుడు.

# ఓటర్లు ప్రతి ఏడాది ఏదో ఎన్నిక కోసం పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదు

**పెన్ పవర్ డెస్క్:**జమిలి ఎన్నికల ప్రతిపాదన 2029-30లో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చిన తర్వాత ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ప్రతి ఏడాది పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదని మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అన్నారు. ఒకేసారి ఎన్నికలు ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల ప్రక్రియకు అది మరింత ఊతమిస్తుందన్నారు. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తరుణంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కోల్‌కతాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఓట్ల కోసం ప్రతి సంవత్సరం నేతలు రావడం పట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. తరుచూ అలాంటి పరిస్థితిని ప్రజలు కోరుకోవడం లేదని వ్యాఖ్యానించారు. జమిలి ఆర్థికాభివద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న జీడీపీకి అదనంగా మరో 1.5 శాతం పెరుగుతుందన్నారు. తద్వారా భారత్ ప్రపంచ మూడో లేదా నాలుగో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ ఛైర్మన్‌గా అనేక రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమయ్యానని వెల్లడించారు. ఇందుకు సంబంధించి 18 వేల పేజీల నివేదిక అందరికీ అందుబాటులో ఉందన్నారు. గ్రంథాలయాలకు వెళ్లకుండానే ఒక మౌస్ క్లిక్‌తో వాటన్నింటిని చూడవచ్చన్నారు.

# టీడీపీలో చేరనున్న మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీకి రాజీనామా చేసిన మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని రేపు టీడీపీలో చేరుతున్నారు. రేపు ఉదయం 11 గంటలకు టీడీపీలో చేరుతున్నట్టు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఆళ్ల నాని టీడీపీలోకి రావడం పార్టీ శ్రేణులకు ఇష్టం లేదని... ఈ విషయాన్ని హైకమాండ్ దృష్టికి కూడా తీసుకెళ్లానని చెప్పారు. కానీ, హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుందని, అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని తెలిపారు. వైసీపీ కుటుంబానికి సన్నిహితులు, జగన్ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్న నేతలు ఇప్పుడు టీడీపీ వైపు చూస్తున్నారని బడేటి చంటి అన్నారు.
రెండు నెలల క్రితం వైసీపీకి, పార్టీ పదవులకు ఆళ్ల నాని రాజీనామా చేశారు. పార్టీ పరంగా టీడీపీ ఎలాంటి హామీ ఇవ్వలేదని... ఆళ్ల నాని స్వచ్ఛందంగానే టీడీపీలో చేరుతున్నారని సమాచారం.

# మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ

**పెన్ పవర్ డెస్క్:**'పాలస్తీన్' అని రాసి ఉన్న బ్యాగ్‌ను ధరించి పార్లమెంట్‌కు వచ్చి వివాదానికి తెరతీసిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ.. ఆ మంటలు చల్లారకముందే మరో వివాదానికి కేంద్రబిందువు అయ్యారు. పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలపై దాడుల నేపథ్యంలో వారికి మద్దతుగా నిలవాలన్న స్లోగన్ రాసి ఉన్న బ్యాగ్‌ను ధరించి కనిపించారు. ప్రియాంక బ్యాగ్ స్ఫూర్తితో ఇతర ప్రతిపక్ష ఎంపీలు కూడా అలాంటి బ్యాగులనే ధరించి నిరసన తెలిపారు. సోమవారం ప్రియాంక లోక్‌సభ జీరో అవర్‌లో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్న దారుణాలపై గొంతెత్తాలని కోరారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రిస్టియన్ల భద్రతపై ఢాకాతో దౌత్యపరమైన సంప్రదింపులు జరపాలని కోరారు.
ప్రియాంకగాంధీ వరుసగా పాలస్తీన్, బంగ్లాదేశ్ పేర్లతో కూడిన బ్యాగులు ధరించి పార్లమెంటుకు రావడం తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రియాంక బ్యాగ్ నిరసనలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. దేశంలోని సమస్యల కంటే విదేశాల్లోని ఆందోళనలకే ఆమె ప్రాధాన్యం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపైనా ప్రియాంక స్పందించారు. తాను ఎలాంటి దుస్తులు ధరించాలో ఎవరు నిర్ణయిస్తారని ప్రశ్నించారు. తనకు నచ్చినవే ధరిస్తానని చెప్పుకొచ్చారు. తన ట్విట్టర్ హ్యాండిల్ చూస్తే ఈ విషయంలో తన వ్యాఖ్యలన్నీ ఇలాగే ఉండడాన్ని గమనిస్తారని పేర్కొన్నారు.

# లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు..

- మొదటి పేజీ తరువాయి

ఈ బిల్లును 129వ రాజ్యాంగ సవరణ బిల్లుగా కేంద్రం ప్రతిపాదించింది. ఈ బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ, సమాజ్ వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ విమర్శల దాడికి దిగారు. ప్రతిపాదిత బిల్లు లోక్‌సభ శాసన సామర్థ్యానికి మించినదని, దీనిని తక్షణమే ఉపసంహరించుకోవాలని మనీశ్ తివారీ డిమాండ్ చేశారు. నియంతృత్వ పోకడకు ఈ బిల్లు నిదర్శనమని ఎస్పీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ అన్నారు.

**వ్యతిరేకించిన విపక్ష పార్టీలు**

కాంగ్రెస్, సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఇండియన్ యూనియన్ ముస్లీం లీగ్(ఐయూఎంఎల్), శివసేన (యూబీటీ)
బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపించాలని విపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ బిల్లు ఓటు హక్కుపై దాడి చేయడమేనని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ వ్యతిరేకించారు. ఈ బిల్లును జేపీసీకి పంపించాలని ఆయన డిమాండ్ చేశారు.

**సమర్థించిన టీడీపీ**

వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును ఎన్డీయే ప్రభుత్వ భాగస్వామి అయిన టీడీపీ పార్టీ సమర్థించింది. లోక్‌సభ, అసెంబ్లీకి ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు పార్టీ సమ్మతం తెలిపింది.

# విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి.. నా బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి

- మొదటి పేజీ తరువాయి

నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్ కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేశ్ ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. విజయసాయి రెడ్డి, అడ్వొకేట్ సుభాష్ కలసి తన భార్య శాంతిని లోబరుచుకుని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్ద ఎత్తున భూములు కొల్లగొట్టారని చెప్పారు. 2022-23 మధ్య కాలంలో తనను ఏమార్చి అమెరికా పంపిన విజయసాయి... నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారని తెలిపారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి, డీజీపీలను కలిసి విన్నవించానని తెలిపారు. ఇప్పటివరకు తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని లోకేశ్ ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసిన కాలంలో రూ. 20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని చెప్పారు. కుంచనపల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ. 3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్ లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని తెలిపారు. విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ. 1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరారు. విజయసాయి కుట్రతో కోల్ కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ చేయించాలని విన్నవించారు. మదన్ విన్నపం పట్ల లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# పేర్ని నాని కుటుంబం మొత్తం పరారీలో ఉంది

- మొదటి పేజీ తరువాయి

187 టన్నుల బియ్యం తినేశారని... దీని విలువ రూ. 90 లక్షలు అని చెప్పారు. పేర్ని నాని కుటుంబం మొత్తం పరారీలో ఉందని తెలిపారు. వైసీపీ అంతా దొంగల పార్టీ అనే విషయం అందరికీ అర్థమవుతోందని చెప్పారు. మరోవైపు, పేర్ని నాని గిడ్డంగిలో రేషన్ బియ్యం మాయం కావడంపై అధికారులు చర్యలు చేపట్టారు. గోడౌన్ లో ప్రస్తుతం
ఉన్న బియ్యాన్ని మచిలీపట్నం మార్కెట్ యార్డ్‌కు తరలిస్తున్నారు. 8 లారీల ద్వారా ఒక్కో లారీకి 500 బస్తాలను లోడ్ చేసి తరలిస్తున్నారు. మొత్తం బియ్యాన్ని తరలించిన తర్వాత గోడౌన్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టనున్నారు.

# కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

- మొదటి పేజీ తరువాయి

ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. చిరు వ్యాపారులకు ఉపయోగపడే తోపుడు బళ్లు, దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నారు. భువనేశ్వరి పర్యటన నేపథ్యంలో టీడీపీ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నాయి.

## వాలంటీర్ వ్యవస్థ లేకుండా చేశారు

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ ఎంతో పారదర్శకంగా జరిగిందని... వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లను అందించారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వికలాంగులు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులకు జగన్ ప్రభుత్వం అండగా నిలబడిందని చెప్పారు.
వాలంటీర్ వ్యవస్థను చంద్రబాబు మనుగడలో లేకుండా చేశారని... ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వాలంటీర్లను పక్కకు తప్పించారని మల్లాది విష్ణు విమర్శించారు. చంద్రబాబు 3 లక్షల మంది పెన్షన్లను తొలగించారని మండిపడ్డారు. 2 లక్షల మంది కొత్తగా పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నారని... వారికి ఇవ్వకపోగా 3 లక్షల మంది పెన్షన్లను తీసేశారని విమర్శించారు. పెన్షన్లను తొలగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జగన్ హయాంలో 66 లక్షల మందికి పైగా పెన్షన్లను ఇచ్చారని చెప్పారు.

## మరో గోడౌన్ పై అనుమానం ఉంది

**పెన్ పవర్ డెస్క్:**పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం గోడౌన్ నుంచి మాయం అయిన అంశంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. పేర్ని నాని గోడౌన్ లో తనిఖీలు నిర్వహించిన అధికారులు అందులో ఉన్న బియ్యాన్ని మచిలీపట్నంలోని మార్కెట్ యార్డుకు తరలించారు.
ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహన్ మట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో గోడౌన్ పై కూడా అనుమానం ఉందని... తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రజలకు చెందిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. క్షేత్ర స్థాయిలో వాస్తవాలను తెలుసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. తప్పు చేసిన వాళ్లు చట్టం చేతుల్లోంచి తప్పించుకోలేరని చెప్పారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవని అన్నారు.

# జోగి రమేశ్ రాక గురించి తెలియదు... టీడీపీ కార్యకర్తలు నన్ను క్షమించాలి

- మొదటి పేజీ తరువాయి

గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సర్దార్ గౌతు లచ్చన్న కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొనడం మీద వివిధ పత్రికల్లో రకరకాల కథనాలు వచ్చాయని గుర్తు చేశారు.
చంద్రబాబు, లోకేశ్ తనకు ఇచ్చిన గౌరవాన్ని జీవితంలో మర్చిపోలేనని, తనను ఆదరించిన కార్యకర్తలు మనోభావాలు దెబ్బతీసినందుకు మరోసారి క్షమాపణ చెబుతున్నానన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను కార్యకర్తలకు తెలియజేయాలనే ఉద్దేశంతో మీడియా ముందుకు వచ్చినట్లు తెలిపారు. పార్టీరహితంగా, టీడీపీ మంత్రిగా, నూజివీడులో టీడీపీ అభ్యర్థిగా... విగ్రహావిష్కరణకు సహాయ సహకారాలు ఉంటాయని, తన అవసరం ఉందనుకుంటే చేస్తానని గౌడ సంఘం సోదరులకు హామీ ఇచ్చానన్నారు. అయితే ఈ కార్యక్రమానికి ఆహ్వానించే అతిథుల నుంచి... కార్యక్రమ ఏర్పాట్ల వరకు టీడీపీకి గానీ, టీడీపీ జాతీయ అధ్యక్షులు, మండల అధ్యక్షులకు గానీ, ఎలాంటి ప్రమేయం లేదని చెబుతున్నానన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం గౌడ సంఘానికి సంబంధించిన వారు మాత్రమే నిర్ణయించారన్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఏ తేదీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలో చెప్పాలని గౌడ సంఘ నాయకులు తన వద్దకు చ్చారని, తాను డిసెంబర్ 15వ తేదీని సూచించినట్లు చెప్పారు. ఆ తర్వాత తనకు ఇన్విటేషన్ పంపించినా అది పూర్తిగా చదివే సమయం లేక పూర్తిగా గమనించలేదన్నారు. 15 వ తారీఖు ఐ అండ్ పీఆర్ మీటింగ్ ఉందని విగ్రహావిష్కరణకు రాలేనని కార్యక్రమాన్ని మీరే చేయాలని గౌడ సంఘ నేతలతో చెప్పానన్నారు. కానీ తాను రావాలని, తన కోసం ప్రోగ్రాంను మధ్యాహ్నానికి వాయిదా వేస్తామని వారు తనకు చెప్పారని, దీంతో అంగీకరించవలసి వచ్చిందన్నారు. ఐ అండ్ పీఆర్ మీటింగ్ పూర్తిచేసుకుని కార్యక్రమానికి హాజరయ్యానని, అక్కడకు వెళ్లిన తాను 'ఆ వ్యక్తి'ని చూసి షాక్‌కు గురయ్యానన్నారు. అది గౌడ సంఘం కార్యక్రమం కాబట్టి తాను సూచనలు, సలహాలు ఏమీ ఇవ్వకుండా... కార్యకర్తలకు మాత్రం క్షమాపణలు చెబుతున్నానన్నారు. అయితే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు అందరూ టీడీపీ నాయకులేనని వెల్లడించారు.

**జోగి రమేశ్‌తో వ్యక్తిగత సంబంధాలు లేవు**

తనకు, జోగి రమేశ్‌కు వ్యక్తిగత సంబంధాలేవీ లేవని స్పష్టం చేశారు. గతంలో తనపై తప్పుడు ఆరోపణలు చేసి తనను ఇబ్బంది పెట్టిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఇది ఉద్ద్యేశ్యపూర్వకంగా జరిగిందని కాదని కార్యకర్తలకు మరోసారి చెబుతున్నానన్నారు. అక్కడ జరిగిన ర్యాలీలో కూడా టీడీపీ కోసం కష్టపడిన వారు, తన విజయం కోసం సహరించిన వారే ఉన్నారని తెలిపారు. అక్కడ ఎలాంటి గొడవ జరిగినా పార్టీకి కార్యకర్తలకు చెడ్డపేరు వస్తుందని భావించి తాను ఏమీ మాట్లాడలేకపోయినట్లు చెప్పారు. చంద్రబాబు, లోకేశ్ తనను నమ్మి తనకు గౌరవ ప్రధమైన హోదాను తనకు ఇచ్చారని, తాను ఎప్పుడూ పార్టీ కోసం, కార్యకర్తల బలాన్ని పెంచడం కోసం, కార్యకర్తల అవసరాలని తీర్చే విధంగా పోరాటం చేస్తానన్నారు. పత్రికల్లో వచ్చిన అవాస్తవాలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.
ఆ తానులో నుంచి నన్ను నేను చీల్చుకుని టీడీపీలోకి వచ్చానని అందరికీ మరోసారి చెబుతున్నానన్నారు. రెండు రోజులుగా పత్రికల్లో వచ్చిన వార్తలను చూస్తే తాను వైసీపీని విమర్శించిన అంశాలు కూడా కనిపిస్తాయన్నారు. నేను వైసీపీకి అనుకూలంగా ఉన్నాననేది పచ్చి అబద్ధమన్నారు. ఈ సంఘటన ఉద్దేశపూర్వకంగా జరిగినది కాదన్నారు.

# పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్

వస్తువులు, పాలిదన్ కవర్లు, వాడొద్దు
జీవీఎంసీ మరియు హాకర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగంపై ప్రచారం'



-9లో

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# రికార్డులను ప్రక్షాళన చేస్తాం !




రెవెన్యూ సమస్యలకు చెక్ పెడతాం.

మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాఖ వేదికగా జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాం తీయ రెవెన్యూ కాన్ఫరెన్స్లో మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రభుత్వ భూముల పరిరక్షణ, రెవెన్యూ సదస్సు ల నిర్వహణ ఇతర అంశాలపై రోజంతా సాగిన సమీక్ష

భాగస్వామ్యమైన ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, ఉత్తరాంధ్ర జిల్లాల కలె క్టర్లు, జేసీలు, ఆర్డీవోలు

ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యా చరణ రూపొందించి..

పటిష్ట చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు









**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, డిసెంబర్ 17 :**ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని రకలా చిక్కుముళ్లను విప్పుతూ రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తామని, రెవె న్యూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజి స్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొ న్నారు. సులభతర రీతిలో భూముల రిజిస్ట్రేష న్ల ప్రక్రియ జరిగేలా చర్యలు చేపడతామని చె ప్పారు. ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని, ఆరోగ్యకర వాతావరణంలో ప్రజ లకు సేవలు అందిస్తామని పేర్కొన్నారు. విశా ఖపట్టణం కలెక్టరేట్ మీటింగు హాలులో మంగ ళవారం జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ రెవెన్యూ కాన్ఫరెన్స్లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. 22ఏ, ఫ్రీ హెూల్డ్, ప్రభుత్వ భూము ల పరిరక్షణ, రెవెన్యూ సదస్సులు,గ్రామ సభలు, పీజీఆర్ఎస్ తదితర అంశాలపై రోజంతా సుదీ ర్ఘంగా సమీక్షించారు.రెవెన్యూ సమస్యల శాశ్వ త పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యా చరణ రూపొందించి ముందుకు సాగనుందని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. దీనిలో భాగంగా 33 రోజుల పాటు రెవె న్యూ సదస్సులు నిర్వ హించి ప్రజా సమస్య లు తెలుసుకునేందు కు ప్రయత్నిస్తోందని గుర్తు చేశారు. గతంలో 6,688 గ్రామాల్లో రీ సర్వే జరిగిం దని, అక్కడ కొన్ని తప్పులు దొర్లాయని వాటిని సరి చేసేందుకు వీలుగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నా మని చెప్పారు. ప్రజల ఆమోదంతో, సంక్లిష్టమైన ప్రక్రియలను సరళతరం చేస్తూ మరళా రీ-సర్వే ను కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. తాజాగా మరొక తొమ్మిది వేల గ్రామాల్లో రీ-సర్వే చేసేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నా రు. ప్రస్తుతం నిర్వహిస్తోన్న రెవెన్యూ సదస్సుల్లో సుమారు 2.80 లక్షల వినతులు వచ్చాయన్నా రు. వీటిలో అధిక శాతం రిజిస్ట్రేషన్, రెవెన్యూ అంశాలకు సంబం ధించే ఉన్నాయని తెలిపారు. గతంలో చేసిన రీ-సర్వే ప్రక్రియలో తప్పిదాలు జరిగాయని, ఈ సారి అలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహిస్తామని పేర్కొన్నారు. రీ-సర్వేకు సంబంధిం చి ప్రతి అంశాన్నీ ప్రజల ముందు ఉంచుతామ ని, ఎస్.ఎం.ఎస్.లు, ఫోన్ కాల్స్ రూపంలో సమాచారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో రెవెన్యూ పరమైన అంశాలను, భూ ముల వివరాలను, మ్యాపులను డిస్ప్లేలో పెడ తామని వెల్లడించా రు. భవిష్యత్తులో రెవెన్యూ పరమైన సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్య లు చేపతామని మం త్రి పేర్కొన్నారు.ఈ రెవె న్యూ సదస్సుల్లో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలని, విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు.విశాఖ ఐటీ హబ్.. ఇక్కడ సమస్యలు రాకుండా చూడాలి,విశాఖ నగరం మంచి ఐటీ హబ్ అని.. ఇక్కడ రెవెన్యూ పర మైన సమస్యలు రాకుండా జాగ్రత్త వహించాలని రెవెన్యూ మంత్రి సూచించారు. ఫ్రీ హెూల్డ్ విష యంలో జాగ్రత్త వహించాలని, రిజిస్ట్రేషన్ల ప్రక్రి య సులభతరంగా జరిగేలా చర్యలు చేపట్టా లని చెప్పారు. ప్రజాప్రతినిధులు, సాధారణ పౌరులు ఇచ్చే వినతులకు సత్వర పరిష్కారం చూపాలని, ప్రజల పట్ల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.

కోర్డు కేసుల విషయంలో త్వరితగతిన స్పందిం చాలి సిసోడియా,రెవెన్యూ పరమైన అం శాలు, భూముల వివాదాలకు సంబంధించి ఉన్న కోర్టు కేసుల్లో అధికారులు త్వరితగతిన స్పందించాల ని, సంబంధిత చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా సూచించారు. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్రస్తావించిన అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు త్వరితగతిన చర్యలు చేపట్టి నివేదించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్లో వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు.ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన కాన్ఫరెన్స్ లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పలు అంశాలపై మాట్లాడారు. ఆయా జిల్లాల పరిధిలో ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రస్తావిం చారు. 22ఏ జాబితా విషయంలో సడలింపులు తీసుకురావాలని, దేవాదాయ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టా లని సూచించారు. పట్టా భూముల క్రమబ ద్ధీకరణ, ప్రాజెక్టులు చేపట్టిన ప్రాంతాల్లో నష్ట పరిహారాలు అందజేత, ఇనాం భూములు, పట్టా భూముల క్రమబద్ధీకరణ విషయంలో సరళరత విధానాలు అనుసరించాలని కోరారు. మ్యుటే షన్ ప్రక్రియపై, సాధా బై నామా విధానంపై పునరాలోచన చేయాలని అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో హెూం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్ లు గణబాబు, వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామా రావు, సురేష్ బాబు, రఘురాజు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, సుందరపు విజయ్ కుమార్,బండారు సత్యనారాయణ,పంచకర్ల రమేష్ బాబు, వంశీ కృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు,పార్వతీ పురం ఎమ్మెల్యే విజయ చంద్ర,శ్రీకాకుళం జిల్లా లోని ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గోండు శంకరరావు,నడుకూటి ఈశ్వరరావు, మామిడి గోవింద రావు,గౌతు శిరీష, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి భాగస్వామ్యమయ్యారు.

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్ విజయ్ కృష్ణన్, పార్వతీపురం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామ రాజు, విజయనగరం జిల్లాల కలెక్టర్లు శ్యామ్ ప్రసాద్, స్వప్నిల్ దినకర్ పుండర్కర్, దినేశ్ కుమార్, బీఆర్ అంబేద్కర్, విశాఖ జే.సి మయూర్ అశోక్, అనకాపల్లి జేసి జాహ్నవి, విశాఖపట్నం జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్. భవానీ శంకర్, ఆర్డీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా







- జిల్లాలో రెవిన్యూ సదస్సుల నిర్వహణ
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం డిసెంబర్17. :** భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జిల్లాలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంగళ వారం ఉదయం ఆనందపురం మండలం శోంతాం గ్రామంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజలు తమ భూ-సమస్యలకు సంబంధిం చిన పరిష్కారానికై దరఖాస్తులను ఈ రెవిన్యూ సదస్సులలో చేసుకోవచ్చున్నారు. విలేజ్ రెవె న్యూ అధికారులు సచివాలయ సిబ్బంది ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొంటున్నారన్నారు. రేషన్ కార్డులలో పేరు తొలగించుట మరియు చేర్చుట, జనన, మరణ ధ్రువపత్రాలకు సంబం ధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూమి కొలతలలో హెచ్చు తగ్గులు ఉంటే ఈ సభలో దరఖాస్తు చేసుకుని దానిని పరిష్కరించుకోవచ్చున్నారు. గ్రామాలలో భూ సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడా నికి మరల భూమి కొలతలు తదితర పనులను చేపట్టవలసి ఉంటున్నందున, అటువంటి వాటి ని 45 రోజుల్లో పరిష్కరించడం జరుగుతుం దన్నారు. గతంలో ఏమైనా తప్పుగా డాక్యుమెం ట్లు పంపిణీ చేసి ఉంటే, అటువంటి వాటిని మరలా క్షుణ్ణంగా తనిఖీ చేసి వాస్తవంగా అర్హు లకు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబ సభ్యులకు సంబం ధించి ఆస్తి తగాదాలు, భూ సమస్యలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులలో ప్రజలు పాల్గొని తమ భూములకు సంబందిం చిన సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు.


ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మహదుర్, మండల రెవెన్యూ అధికారి శ్యామ్, విలేజ్ రెవెన్యూ అధికారులు సచివా లయ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పా ల్గొన్నారు.

# అంత: రాష్ట్ర సమస్య పూర్తయితే జంఝావతి ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టుకు నిరంతరాయంగా సాగునీరు అందిస్తాం

- జంఝావతి జలాశయ పథకం కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.జగదీశ్వరరావు

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబర్ 17 :** జంఝావతి జలాశయ పథకం నాగావళి నదికి ఉపనది అయిన జంఝావతి నదిపై జిల్లాలోని కొమరాడ మండలం రాజ్యలక్ష్మీపురం గ్రామం వద్ద 1976లో ప్రారంభించబడినట్లు జలవనరుల శాఖ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు జంఝావతి జలాశయ పథకం కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.జగదీశ్వరరావు తెలిపారు. ఈ పథకం ద్వారా 5 మండలాల పరిధిలోగల 75 గ్రామాలకు చెందిన 24,640 ఎకరాల భూమికి సాగునీటిని అందించాల్సి ఉందని తెలిపారు. నదీ పరీవాహక ప్రాంతంలో మొత్తం 2,245 ఎకరముల భూమి ఉండగా, అందులో 1,175 ఎకరముల భూమి ఒడిషా రాష్ట్రం భూభాగంలో ఉందన్నారు. ఒడిషా ప్రభుత్వం 1175.10 ఎకరాల భూమిని అప్పగించనంత వరకు రిజర్వాయర్ నింపడం సాధ్యం కాదని, 24,640 ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

ఒడిషా రాష్ట్ర భూములు ముంపునకు గురికాకుండా రబ్బరు డ్యామును ఉపయోగించి లోలెవెల్ కాలువ క్రింద గల కొంత భాగం ఆయకట్టుకు ఖరీఫ్ 2006 నుండి నీటిని సరఫరా చేయడం జరుగుతున్నట్లు చెప్పారు.. 650 హార్స్ పవర్ గల 3 మోటార్లుతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1ఆర్ కాలువ క్రింద ఖరీఫ్ 2008 సంవత్సరం నుండి కొంత ఆయకట్టుకు నీరు సరఫరా చేయడం జరుగుతున్నదని అన్నారు. రబ్బరు డ్యామ్ ఉపయోగించి జంఝావతి కాలువలు లోలెవెల్ మరియు ఆర్ కాలువ ద్వారా 9000 ఎకరముల ఆయకట్టుకు నీరు సరఫరా చేయడం జరుగుతుందని, ఈ జలాశయం ప్రారంభం నుండి ఇప్పటి వరకు 122.50 కోట్ల రూపాయలు ఖర్చు అయినది గతం లో కాలువ పనులను ఇ.పి. సి పద్ధతి లో చేపట్టిన గుత్త దారులు కాలువ అభివృద్ధి పనులు అసంపూర్తిగా విడిచి పెట్టడం వల్ల ప్రభుత్వం ఆ ఏజన్సీ కాంట్రాక్టును రద్దు చేసి మిగిలి ఉన్న పనులు పూర్తి చేయమని ఆదేశించిన్నట్లు చెప్పారు. జి.ఓ. యమ్. యస్ నెం 71, తేది. 29.06.2016 ద్వారా మిగిలిఉన్న ప్యాకేజ్ ఎం పనులు పూర్తి చేయుటకు ప్రభుత్వం వారు రూ. 107.03 కోట్ల రూపాయలకు పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మిగిలి ఉన్న కాలువ పనులు నెల్లూరు లోని మెసర్స్ ఆర్ కె యన్ ప్రాజెక్ట్స్ వారికి .28.44 కోట్ల రూపాయలకు అప్పగించిన్నట్లు చెప్పారు. ఈ ఏజెన్సీ ఇప్పటి వరకు సుమారు 22.54% పనిని మాత్రమే పూర్తి చేసారని, ఇప్పటివరకు రూ.5.52 కోట్లు బిల్లులు చెల్లించిన్నట్లు పేర్కొన్నారు. ఈ ఏజన్సీ కూడా కాలువ పైన కట్టడాల పనులు అసంపూర్తిగా నిలిపివేసి ఒప్పందంను రద్దు చేయవలసినదిగా ప్రభుత్వం వారిని కోరడం జరిగిందన్నారు. కాని సదరు గుత్తేదారుడి విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించి పునఃప్రారంబించమని ఆదేశించడంతో తదనుగుణంగా గుత్తేదారుడుకు పలుమార్లు పున: ప్రారంబించమని కోరినట్లు చెప్పారు. గుత్తేదారుడు పునఃప్రారంబించిన తరువాత మిగిలివున్న జంఝావతి కాలువ పనులు మరియు డిస్ట్రిబ్యూటరి పనులు పూర్తిచేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిదంగా కొమరాడ మండలం దంగభద్ర వద్ద కాలువ డీప్ కట్ పనులను ప్రభుత్వం వారు 2021 సంవత్సరంలో రూ. 3.26 కోట్ల పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని,గుత్తేదారునితో 2022 సంవత్సరంలో రు. 2.94 కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. గుత్తేదారు దంగభద్ర వద్ద పూడిక తీతలు చేయుట,ఈజనింగ్ ఆఫ్ స్లోప్స్ పనులు చేయటం జరిగినట్లు చెప్పారు. ఇప్పటివరకు మొత్తం పనిలో 40% పనిని పూర్తిచేసారని, ఇంతవరకు రూ.27 లక్షలకు పేమెంట్ చేయగా, ఇంకా రూ.84 లక్షలకు పేమెంట్ పెండింగ్ లో ఉన్నట్లు చెప్పారు. మిగిలిన పని ఈ సీజన్లో పునః ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం %ప్ట్రఅస్త్రష్ట్ర జూతీఅశీతీశ్‌ఎ షశీతీఎం% లో లోలెవెల్ కాలువ పరిదిలో 3.36 లక్షల రూపాయలకు అంచనాలకు పరిపాలన మరియు సాంకేతిక అనుమతులు లభించడం జరిగిందని,



ప్రస్తుతం టెండర్స్ పిలవడం జరుగుతుందన్నారు. పైన తెలిపిన పనులు అంత: రాష్ట్ర సమస్య పూర్తయిన పిమ్మట జంఝావతి ప్రాజెక్ట్ ప్రతిపాదిత 24,640 ఎకరముల ఆయకట్టుకు నిరంతరాయంగా నీరు సరఫరా చేయవచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## మంపలో ప్రశాంతంగా గ్రామ రెవెన్యూ సదస్సు




**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 17:** మంగళవారం మండలంలోని మంప గ్రామ సచివాలయం లో నిర్వహించిన గ్రామ రెవిన్యూ సదస్సు ప్రశాంతంగా సాగింది. ప్రజల నుండి మొత్తం 61 వినతులు రాగా, వీటిలో ఎఫ్ లైన్ కొరకు 2, మ్యుటేషన్స్ 51, డి-పట్టాల కొరకు 5, వెబ్ ల్యాండ్ లో నమోదు కొరకు 3 చొప్పున వినతులు వచ్చాయి. ఈ సదస్సులో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, తాసిల్దార్ ప్రసాద్, సర్పంచ్ త్రినాథ్ మూర్తి పడాల్, డిప్యూటీ తహసీల్దార్ కుమార స్వామి,
రీ సర్వే డీటీ పి.అప్పన్న, ఆర్ ఐ రాజన్న దొర, మండల సర్వేయర్, వీఆర్వో సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి, , పలువురు రెవిన్యూ సిబ్బంది, పలువురు రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ కు పదేళ్ల జైలు శిక్ష

- 2017లో ఆర్ వి నగర్ వద్ద లారీ ప్రమాద ఘటనలో ఆరుగురు మృతి
- జీకే వీధి సిఐ పి.వరప్రసాద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ డిసెంబర్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్వి నగర్ గ్రామం వద్ద 2017 ఏప్రిల్ నెలలో లారీ తో జరిగిన ప్రమాదంలో సుమారు ఆరుగురు చనిపోయారు. ప్రమాద కారకులైన లారీ డ్రైవర్ కు కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్షను విధించిందని గూడెం కొత్తవీధి సిఐ పి. వరప్రసాద్ మీడియాకు తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2017 ఏప్రిల్ నెలలో ఆర్వి నగర్ వద్ద లారీ ప్రమాదంలో ఆరుగురు మరణించారని, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ అనిల్ పులిపాటి, డీఎస్పీ చింతపల్లి సబ్ డివిజన్ వారు ముద్దాయి అయినా లారీ డ్రైవర్ తరుణ్ హల్దర్(26)పై 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు విశాఖపట్నంలో చార్జ్ షీట్ ఫైల్ చేశారని తెలిపారు. పోలీస్ వారి తరఫున బి.వీరభద్రరావు అడిషనల్ పిపి కేసును వాదించారని,ఈ కేసు విచారణ సమయంలో జీకే వీధి ఎస్సై కే.అప్పలసూరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వరప్రసాద్ సాక్షులను సరైన సమయంలో 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు విశాఖపట్నంలో హాజరుపరచడం జరిగిందని తెలిపారు. 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు విశాఖపట్నం జడ్జ్ పి.గోవర్ధన విచారణ చేపట్టారని తెలిపారు. విచారణలో ముద్దాయి అయిన లారీ డ్రైవర్ తరుణ్ హల్దర్ పై నేరం రుజువు అయినందున ముద్దాయికి 10 సంవత్సరాల జైలు శిక్ష, 2000 రూపాయలు జరిమానా విధించారని సీఐ వరప్రసాద్ తెలిపారు. ఈ కేసును వాదించిన అడిషనల్ పీపీ బి.వీరభద్రరావు,12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు విశాఖపట్నం జడ్జ్ పి.గోవర్ధన కు జీకే వీధి సిఐ వరప్రసాద్ మరియు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు అధిక వేగంగా వెళ్లే వారిపై, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారి పై,పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మండల విఆర్ఓ ల సంఘం అధ్యక్ష,కార్యదర్శిలు గా మాణిక్యాలరావు,యశ్వంత్.....




**నాతవరం పెన్ పవర్ (డిసెంబర్ 17):** మండలంలో గల విఆర్ఓ ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని మండల విఆర్ఓల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు పి,మాణిక్యాలరావు,సబ్బవరపు యశ్వంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నాతవరంలో మండల వీఆర్వోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో గల వీఆర్వోలు నూతన అధ్యక్ష, కార్యదర్శులు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలో వీఆర్వోల సమస్యల పరిష్కారానికి తమ వంతు నిరంతరం కృషిచేసి, విధులు సక్రమంగా నిర్వహించేందుకు, ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవ చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని వారు అన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులును వీఆర్వోలు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల విలేజ్ రెవెన్యూ అధికారులు పాల్గొనడం జరిగింది.

## నేడు మూడు మండలాల వాలంటీర్ల సమావేశం :-

చింతపల్లి వాలంటీర్ల మండల అధ్యక్షుడు వేములపూడి పరమేష్



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 17:-** రాష్ట్ర కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 26, 27, 28వ తేదీలలో వాలంటీర్ లు చేపడుతున్న సామూహిక రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని చింతపల్లి మండల వాలంటీర్ల సంఘం అధ్యక్షుడు వేములపూడి పరమేష్ అన్నారు. ఈ నెల 26, 27, 28 తేదీలలోజిల్లాలోచేపట్టబోతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా నేడు (18వ తేదీన)చింతపల్లి,కొయ్యూరు, జికె వీధిమండలాలవాలంటీర్ల సమావేశంను చింతపల్లి గిరిజన భవన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, మూడు మండలాల వాలంటీర్లు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. వాలంటీర్లను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని, ఎన్నికల ముందువాలంటీర్లకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చి నేడు వాలంటీర్ల ఊసే తేవడం లేదని, నేడు ఎంతోమంది వాలంటీర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి వాలంటీర్లకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ ఉపాధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూమి పత్రాలు మార్చేందుకు మ్యుటేషన్ తప్పనిసరి






- తహసీల్దార్ టి.రామకృష్ణ
- సంకాడ సచివాలయం కేంద్రం వద్ద రెవెన్యూ సదస్సు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 17:** భూ యజమాని మరణాంతరం భూమి పత్రాలను భార్య లేదా వారసుల పేరిట మార్చాలంటే మ్యుటేషన్ ద్వారా సాధ్యమని తహశీల్దార్ టీ.రామకృష్ణ అన్నారు. మంగళవారం గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ గ్రామ సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారులు చనిపోయిన తర్వాత వారి భార్యకు లేదా వారసుల పేరిట భూమి పత్రాలను మార్చేందుకు మ్యూటేషన్ తప్పనిసరి అన్నారు. మ్యుటేషన్ చేసేందుకు మరణించిన భూ యజమాని మరణ ధృవపత్రం,కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు తప్పక అవసరమవుతాయని అన్నారు. రెవెన్యూ సదస్సులలో మ్యూటేషన్,వెబ్లాండ్ నమోదు,వంటి భూ సమస్యలపై రైతుల ద్వారా అర్జీలు స్వీకరించి వెంటనే ఆన్లైన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీంతో రైతులు ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఈ క్రాప్ పంట రుణాలు పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. పట్టాదారులు వారి సొంత భూములలోనే సాగు చేసుకోవాలని పక్కవారి భూములను ఆక్రమించరాదని అలా చేస్తే ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ప్రకారం 14 సంవత్సరాల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలియజేశారు.ప్రభుత్వ భూములను ఆక్రమణ చేయరాదన్నారు.రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.సంకాడ రెవెన్యూ గ్రామంలో రైతుల నుండి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే ఆన్లైన్ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, వైస్ ఎంపీపీ లోత దేవుడు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవ్, వీఆర్వో తరుణ్, సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్య పడాల్, మండల సర్వేయర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 17:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గూడెం కొత్త వీధి మండల ఎంపీడీవో కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై 17,18 వ తేదీలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది. ఇందులో భాగంగా 17వ తేదీన ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పంచాయతీల సర్పంచులు,ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బందితో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ జె. రామనాథన్, విశాఖపట్నం నుండి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ట్రైనింగ్ మేనేజర్ చిన్నారావు ముఖ్య అతిథులుగా పాల్గొని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,ఈవో పిఆర్డి పాపారావు, ఏవో ఇమ్మానియేల్, ట్రైనింగ్ ఆఫీసర్స్ జ్యోతి బాబు,అరుణ్ కుమార్, వివిధ పంచాయతీల సర్పంచులు,ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపు తప్పి ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

- చింతపల్లి ఏరియా హాస్పిటల్ కి తరలింపు





**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 17:-** చింతపల్లి మండలంలో పర్యాటక ప్రాంతాల్లో సందర్శించి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడిన సంఘటన కొయ్యూరు మండలంలోని బొంతువలస గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై పర్యాటక ప్రాంతాలైన లంబసింగి, తాజంగి, కొత్తపల్లి జలపాతాలు సందర్శించి తిరుగుప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. మంగళవారం కొయ్యూరు మండలం శరభవరం గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు కాకర అఖిల్, కాకర సాయి చంద్ ద్విచక్రవాహనంపై పర్యాటక ప్రాంతాలు సందర్శించారు. తిరుగు ప్రయాణంలో పెదవలస, బూదరాళ్ల ఘాటీ రోడ్డులో బొంతువలస గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం బ్రేకులు ఫెయిల్ అయ్యి అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరిని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించాగా వైద్యాధికారి రమేష్ ప్రథమ చికిత్సను అందించారు. అఖిల్ తలకు తీవ్రంగా గాయమైందని, సాయిచంద్ సోల్డర్ బోను విరిగిపోయిందని, మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,ఏపీడి లోకేష్ తో కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై ఏపీవో చల్లంగి రాంప్రసాద్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు. మండలంలో మొత్తం జాబ్ కార్డులు ఎన్ని ఉన్నాయి, అందులో పని చేస్తున్న వారు ఎంతమంది, పనిచేయని వారు ఎంతమంది,కూలీలకు అందిస్తున్న వేతనం వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు.జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని,అలాగే ప్రభుత్వాన్ని నిర్దేశించిన కూలీని లబ్ధిదారులకు అందేలా చూడాలని తెలిపారు. కూలీలకు 300 రూపాయల కూలి వచ్చేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తో పాటు ఏపీడి లోకేష్, ఏపీవో చల్లంగి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన సామాజిక బాధ్యత





**గాజువాక : పెన్ పవర్, డిసెంబర్ 17:**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 65 వ వార్డు గిరిజా కోలనీలో వేస్ట్ పికర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథులుగా గాజువాక తహశీల్దార్ తోట శ్రీవల్లి,స్థానిక కార్పోరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వీధుల్లో పడేసి ఉన్న వ్యర్థాలను ఏరుకుంటూ కాలం గడుపుతున్న మహిళలకు కొంత తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.వారి జీవనోపాధికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.డిబిఆర్ఎస్ సంస్థ మురికివాడల్లో ఇటువంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మహిళల్లో ఉత్తేజాన్ని,చైతన్యాన్ని నింపడం గొప్ప విషయమని పేర్కొన్నారు.కంచరపాలెం,పెందుర్తి,గాజువాక మండలాల్లో గుర్తించిన గ్రామాల్లో తరచూ ఇటువంటి కార్యక్రమాలు అమలు చేస్తూ ఉండాలని సూచించారు.ప్రత్యామ్నాయ జీవనోపాధిలో భాగంగా 30 మంది మహిళలకు సిల్వర్ సామాన్లు,చీపుర్లు అందజేశారు.కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్,మృణాళిని, డిబిఆర్ఎస్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ నిఖిల,కమ్యూనిటీ మొబలైజర్,ధనలక్ష్మి, అజయ్,గురునాథ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేవల్ హెలికాప్టర్ మ్యూజియం

- నిర్మాణ పనుల విషయంలో రాజీ పడవద్దు
- వి.ఎం.ఆర్.డి.ఏ.చైర్మన్ ఎం.వి ప్రణవ్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 17. :**అతి త్వరలో విశాఖ బీచ్ రోడ్ లో అందుబా టులోకి రానున్న నేవల్ హెలికాప్టర్ మ్యూజి యం -వి.ఎం.ర్.డి.ఏ.చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మంగళవారం ఉదయం -వి.ఎం. ర్.డి.ఏ. కమిషనర్ తో కలిసి నేవల్ హెలికాప్టర్, మల్టి లెవల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టు పనులు ఆకస్మిక తనిఖీలు చేసిన -వి.ఎం.ర్.డి.ఏ. చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ విశాఖ పర్యాటక అభివృద్ధి భాగంగా నేవల్ హెలికాప్టర్ మ్యూజియం ఏర్పాటు- వి.ఎం.ర్.డి.ఏ.చైర్మన్ ఎం వి ప్రణవ్
మల్టి లెవల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టు త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం
నిర్మాణ పనుల విషయంలో రాజీ పడవద్దని హెచ్చరించిన చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

# చింతపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం :- ఎంపీడీవో శ్రీనివాసరావు








**చింతపల్లి పెన్ పవర్, డిసెంబర్ 17:**
చింతపల్లి మండలం సమావేశ మందిరంలో, మండల పరిధి అధికారులు, సచివాలయ సిబ్బంది (స్థిరమైన అభివృద్ధి) లక్ష్యాలపై 17,18 వ తేదీలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించటంజరుగుతుంది.
ఇందులోభాగంగా17వతేదీనమొదటిరోజుశిక్షణాకార్యక్రమాలో ఎంపీడీవోకార్యాలయంలో జరిగింది సచివాలయం సిబ్బందితో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శిక్షణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, , విశాఖపట్నం నుండి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ట్రైనింగ్ మేనేజర్ చిన్నారావు ముఖ్య అతిథులుగా పాల్గొని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు , సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం తేమశాతం 17కు మించరాదు..!

**మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి**

**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 17:**మంగళవారం మండలంలోని ఎం.మాకవరం రైతు సేవ కేంద్రంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమ నిర్వహణలో భాగంగా మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారిణి ఉమాదేవి మాట్లాడుతూ- రైతులు ఎవరైతే ధాన్యం అమ్మకానికి ఇవ్వదలుచుకున్నారో, వారు తమ ధాన్యం తేమ శాతాన్ని 17% ని కి మించకుండా జాగ్రత్త వహించాలన్నారు. అటుపై సంబంధిత కేంద్రానికి ఇవ్వవలసిందిగా కోరారు. అలాగే ఈ క్రాప్ లో నమోదు తప్పనిసరని వివరించారు. అదేవిధంగా ఇప్పటివరకు సంబంధిత కేంద్రాలు ద్వారా 5గురు రైతులుకు సొమ్ము వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది చెప్పే సూచనలు రైతులు పాటించాలని కోరారు.




ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఒక క్వింటాకు రూ. 2300లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది సంధ్య, ఉష తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ...వాహణ చోదకులకు తీవ్ర గాయాలు..



**కురుపాం/జియ్యమ్మ వలస ,పెన్ పవర్, (డిసెంబర్-17):**జోగిరాజు పేట సమీపంలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీ కొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.స్థానికులు అందించిన వివరాల్లోకి వెళితే
కురుపాం నుంచి కిచ్చాడ వెళ్తున్న నిమ్మక కైలాష్ (27) , కిచ్చాడ నుంచి కన్నపుదొరవలస ఇంటికి తమ ద్విచక్ర వాహనాలు తో వెళ్తున్న బంగారి నాగార్జున(33) ఎదురెదురు గా బలంగా డీ కొట్టు కొని తీవ్ర గాయాల పాలయ్యారు.స్థానికులు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ప్రథమ చికత్స ను అందించిన వైద్యులు
ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించాలని సూచించటం క్షత గాత్రులను తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరిస్తాం తాహసిల్దార్ త్రినాధ రావు నాయుడు వెల్లడి

**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 17:**రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఫిర్యాదులను పరిష్కరిస్తామని పాడేరు తాహసిల్దార్ వి.త్రినాధరావు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం డి.గొందూరు,కాడేలి గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.భూ సమస్యలు, భూ సరిహద్దులు సమస్యలు, భూ ఆక్రమణలు,మ్యూటేశన్ల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డి గొందూరులో (55)ఫిర్యాదులు,కాడేలి గ్రామంలో (48) ఫిర్యాదులు అందాయని చెప్పారు.ప్రతి ఫిర్యాదుకు పరిష్కార మార్గం చూపిస్తామని పాడేరు తహసిల్దార్ వి.త్రినాధరావు చెప్పారు ఈ సదస్సులో డిప్యూటీ,తాహసిల్దార్ పి.పోలరాజు,ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు






## గురుకుల విద్యార్థి...ఆచూకీ ఇంకా కానరాలేదు...!

**బృందాలుగా గాలిస్తున్న పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు**



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 17:**
ఈ శుక్రవారం నుండి అదృశ్యమైన కొయ్యూరు గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థి వంతల మనోజ్ తేజ్ (14) ఆచూకీ ఇంకా కాన రాలేదు . విద్యార్థి మనోజ్ తేజ్ ఇటు పాఠశాలలో ఉండక, ఆటో స్వగ్రామమైన పాడేరు మండలం, పాత పాడేరు వెళ్లక మరి ఎక్కడికి వెళ్లాడో? తెలియక పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు తనమునకలవుతున్నారు. మరోవైపు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తమకు అందిన ఫిర్యాదు మేరకు తమదైన శైలిలో విద్యార్థి ఆచూకికై వాకబు చేస్తున్నారు. విద్యార్థి ఆచూకీ తెలిసినవారు 9440904241 సెల్ నెంబర్ కు కాల్ చేయాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. అలాగే పాఠశాల యాజమాన్యం, విద్యార్థి తల్లిదండ్రులు ఎవరికివారుగా విద్యార్థి ఆచూకీకై గాలిస్తూ, ఆచూకీ తెలిసినవారు తమకు తెలియజేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం విద్యార్థి అదృశ్య విషయం మిస్టరీగా మారింది.?

## పెన్షనర్స్ ఉద్యమకారుడు నకరా కు ఘన నివాళులు అర్పించిన పాడేరు స్థానిక పెన్షనర్స్.





**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 17.**అల్లూరి జిల్లా పాడేరు స్థానిక పెన్షనర్స్ మాట్లాడుతూ ఉద్యమకారుడు డి.ఎస్. నకరా కు ఘన నివాళులర్పించారు.43వ జాతీయ పెన్షనర్ దినోత్సవం సందర్భంగా పాడేరు స్థానిక పెన్షనర్స్ భవనంలో రిటైర్డ్ ఏటిఓ నాగభూషణం రాజు, రిటైర్డ్ ఎస్.డి. సీ. టి అప్పారావు నకరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పెన్షనర్స్ మాట్లాడుతూ దేశంలో పెన్షన్స్ సాధనకు నకరా విశేష కృషి చేశారని అన్నారు.పెన్షనర్లకు చిరాస్మరణీయుడని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అడాకుల గ్రామసభ పెసా నియమాలకు విరుద్ధం. రద్దుచేయాలని జిల్లా కలెక్టర్ కు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర వినతి.




**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్17.**అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం అడాకుల గ్రామంలో ఆదివాసేతరులకు భూమి పట్టాలు ఇవ్వడానికి ఈ నెల 19న నిర్వహించనున్న గ్రామసభ రద్దుకు తాహసిల్దార్ ఆదేశించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. పెసా గ్రామసభ కార్యదర్శి, ఉపాధ్యక్షులను సంప్రదించకుండా,తహసిల్దార్ నోటిసు జారీ చేయడం పెసా చట్టం నిబంధనలకు విరుద్ధమని,ఆడాకుల వద్ద నిర్వంచాబోవు గ్రామసభను తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేసారు.

కొయ్యూరు మండల పరిధి అడాకుల గ్రామంలో గ్రామసభ నిర్వహించడానికి తహసిల్దార్ నోటీసులు జారీ చేశారని, నోటీసులో తహసిల్దార్ పేర్కొన్నదాని ప్రకారం, (36) మంది ఆదివాసేతరులు తాము సాగు చేసుకుంటున్న భూములకు వెబ్ ల్యాండ్లో తమ పేర్లను ఎక్కించి ఆ భూమికి ఈ-పాస్‌బుక్కులు జారికి గతంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (%ఒ.ఔ%)కు దరఖాస్తు చేసుకున్నారని, నామా మాత్రపు గ్రామసభ నిర్వహించి అదివాసేతరుల పేర్లు వెబ్ ల్యాండ్ లో చేర్చడానికి గ్రామసభ ప్రతిపాధన తెచ్చారని రామారావు దొర తెలిపారు. అయితే నాన్ ట్రైబల్స్ కు భూమి హక్కులు కల్పించడానికి గ్రామసభ నిర్వహించే అధికారం షెడ్యూల్డ్ ప్రాంతంలో అధికారులకు లేదని, ఆదివాసుల రక్షణ చట్టాలపై అవగహన లేక అత్యుత్సాన్ని ప్రదర్శిస్తున్నారని అధికారుల తీరును తప్పుపట్టారు. 2011 లో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్ ప్రకారం అడాకుల, కించలి,కిష్టారం,జి.కె.గూడెం గ్రామాలు, అడకుల గ్రామసభ పరిదిలోకి వస్తాయని,కించలి, కిష్టారం, జి.కె.గూడెం గ్రామాలకు తహసిల్దార్ తన నోటీసును పంపలేదని అన్నారు.పెసా నియమం నాలుగు ఉప నియమం %×ఎ% ప్రకారం, గ్రామసభ సమావేశానికి కోరం అవసరమని,గ్రామసభ పరిధిలో ఓటు హక్కు కలిగి ఉన్న మొత్తం సభ్యులలో 1/3 వంతు కంటే తక్కువ ఉండరాదని స్పష్టం చేసారు. అలాగే వీరిలో కనీసం 50 శాతం (%ూ%) సభ్యులు ఉండాలని, కానీ అడాకుల గ్రామంలో (ఆదివాసేతర) సభ్యులు ఎక్కువ మంది ఉండటం వలన కోరం సరిపోదని అన్నారు. కేవలం అడాకుల ప్రజలతో మాత్రమే గ్రామసభ నిర్వహించడం సాధ్యం కాదని,పెసా నియమం నాలుగు ప్రకారం గ్రమసభకు సభ్యుడు కానివారు గ్రామసభ నిర్వహించలేరని స్పష్టం చేసారు. కొయ్యూరు తహసిల్దార్ అడాకుల గ్రామసభ సభ్యుడు కానప్పుడు,గ్రామసభ నిర్వహణకు నోటీసు ఎలా? జారీ చేస్తారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిసెంబర్ చివరినాటికి షెడ్యూల్డ్ ప్రాంతాలలో గ్రామసభ కార్యదర్శి, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిందని, గ్రామసభ ఎన్నిలు తర్వాత గ్రామసభ నిర్వహించుకోవచ్చని అన్నారు.అంతేకాకుండా, కొయ్యూరు తహసిల్దార్ అడాకుల వద్ద గ్రామసభ నిర్వహించడానికి జారీచేసిన నోటిసు షెడ్యూల్డ్ ప్రాంతంలో భూ బదలాయింపు నిషేద చట్టం (1959,1970,(1/70) నిబంధనలకు, మాత్రమే కాకుండా సమతా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు స్ఫూర్తికి కూడా విరుద్ధమని అన్నారు.అడాకులలో గురువారం జరగనున్న గ్రామసభ రద్దుకు,కొయ్యూరు తహసిల్దార్‌ను ఆదేశించాలని జెఏసి బృందం కలెక్టర్ ను కోరినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమనికి ఆదివాసీ జెఏసి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని నాగరాజు లు పాల్గొన్నారు.

## బొంతువలస ఘాటీలో అదుపు తప్పి బైక్ బోల్తా బోల్తా

ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు.





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 17:**రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడిన సంఘటన గూడెం కొత్తవీధి మండలంలోని బొంతువలస గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై పర్యాటక ప్రాంతాలైన లంబసింగి, తాజంగి, కొత్తపల్లి జలపాతాలు సందర్శించి తిరుగుప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. మంగళవారం కొయ్యూరు మండలం శరభవరం గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు కాకర అఖిల్, కాకర సాయి చంద్ ద్విచక్రవాహనంపై పర్యాటక ప్రాంతాలు సందర్శించారు. తిరుగు ప్రయాణంలో పెదవలస, బూదరాళ్ల ఘాట్రోడ్డులో బొంతువలస గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం బ్రేకులు ఫెయిల్ అయ్యి అదుపు తప్పి ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని పెదవలస పీహెచ్సీకి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం ఇద్దరిని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.వైద్యాధికారి రమేష్ ప్రథమ చికిత్సను అందించారు. అఖిల్ తలకు తీవ్రంగా గాయమైందని, సాయి చంద్ సోల్డర్ బోను విరిగిపోయిందని, మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు.

## ఆధార్ స్పెషల్ డ్రైవ్ ను సచివాలయ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలి...





**కురుపాం, పెన్ పవర్, డిసెంబర్-17,**ఆధార్ స్పెషల్ డ్రైవ్ ను సచివాలయ సిబ్బంది సద్వినియోగం చేయాలని గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి బి. రామ్ గోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో జె. ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ పై సచివాలయ సిబ్బందికి ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికంగా ఆధార్ కార్డు లేకుండా ఉన్నట్లుగా గుర్తించారని కావున ప్రత్యేక డ్రైవ్ కింద పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో , సచివాలయల్లో ఈ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని న్యూ ఎన్రోల్మెంట్ ఆధార్ అప్లికేషన్ ప్రక్రియలను గ్రామ పరిధిలో గల పాఠశాల ఉపాధ్యాయులు, అంగనవాడి వర్కర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లతో సమన్వయం చేసుకొని సదరు డిజిటల్ అసిస్టెంట్ మరో సచివాలయం ఉద్యోగిని సహకారం తీసుకొని స్పెషల్ డ్రైవ్ ఆధార్ ను విజయవంతం చేయాలని కోరారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, డిసెంబర్ 17 :** జీవీఎంసీ 92వ వార్డ్, గోపాలపట్నం, కంపరపాలెంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పెథకం శెట్టి గణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు ప్రజల యొక్క సమస్యలను సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకొచ్చి, పరిష్కారం దిశగా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 89వ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు, గోపాలపట్నం మండల తహసీల్దార్ సిహెచ్ వి.రమేష్, జోనల్ కమిషనర్ హేమవతి, ఇండోమెంట్ ఈవో శేఖర్ బాబు మరియు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళా నాయకులు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ , జీవిఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గున్నారు.





## ఉమ్మడి మూడు జిల్లాల రెవెన్యూ సదస్సులో పాల్గొన్న:రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్



**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్17.**విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయ లో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ హోంమంత్రి అనిత ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి మూడు జిల్లాల జిల్లా కలెక్టర్లు ఆర్డీవోలు ఇతర ఉన్నత స్థాయి అధికారులతో జరిగిన రెవిన్యూ సదస్సులో మాజీ మంత్రివర్యులు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు గిరిజన ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ హోం మంత్రి అనిత దృష్టికి గిరిజన ప్రాంత రెవెన్యూ సమస్యలను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తీసుకువెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్య పరిష్కారం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని చేపడుతుందని ఏళ్ల తరబడి నుండి భూ సమస్యతో అనేకమంది బాధపడుతున్నారని రెవెన్యూ సదస్సులు ఒక పరిష్కారం వేదికగా దొరికిందని రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు విశాఖపట్నం కలెక్టరేట్లో జరిగిన సదస్సులో మూడు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పంచకర్లతో మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ ప్రోగ్రాం





**పెందుర్తి, పెన్ పవర్, డిసెంబర్ 17 :** జీవీఎంసీ 95వ వార్డులో ఉదయం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా వార్డులో వరలక్ష్మి నగర్, సంతోష్ నగర్, జీవీఎంసీ స్వీపర్స్ కాలనీలలో స్థానిక వార్డు అధ్యక్షులు దాట్ల మధు, కంచిపాటి మధు మరియు జోనల్ కమిషనర్ హైమావతి సమక్షంలో పర్యటించారు. కాలనీలో ప్రధాన సమస్యలైన మహిళా మండల బిల్డింగ్, రోడ్స్, యుసిడి వర్క్స్, స్ట్రీట్ లైట్స్ మరియు పెండింగ్లో ఉన్న రోడ్లను వెంటనే ఇష్టమేషన్స్ వేసి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కాలనీ చుట్టుపక్కల పందులు, కుక్కలు మరియు పాములు నుండి రక్షించాలని, ప్రజల విన్నపం మేరకు జంగిల్ క్లియరెన్స్ చేయించాలని అధికారులకు ఆదేశాలను ఇవ్వడం జరిగినది. నడక మధ్యలో స్థానిక సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచికరులతోపాటు కాలనీ పెద్దలు వర్మ, సత్య, నరసింహమూర్తి, రాంబాబు, కోన మోహన్ కుమార్ నాయుడు, కళ్యాణ్, భాగ్య, వేణి, రమణమ్మ, రాపర్తి కిషోర్, అయితే శ్రీనివాసరావు, ముమ్మాన సతీష్, వరోధిని, వెంకటేశ్వరరావు, మెండా సతీష్, 94వ వార్డ్ అధ్యక్షులు గంటల దివాకర్, పిన్నేటి పార్వతి, సానాతి దేవుడు, తనకాల శ్రీనివాస్, శ్రీను యాదవ్, జగన్మోహన్ పాత్రుడు, లక్కీ గోవింద, ఆర్ఎస్ నాయుడు, అప్పారావు, స్థానిక పార్టీ ముఖ్య నేతలు, జీవీఎంసీ జోనల్ అధికారులు మరియు సచివాలయం సిబ్బంది మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## విద్యుత్ శాఖ వనభోజనాలు.



**అరకులోయ పెన్ పవర్ 17 :**అల్లూరి జిల్లా అరకులోయ మండల కేంద్రం పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. మూడు మండలాల చెందిన కరెంట్ పైప్ లైన్స్ సిబ్బంది పిక్నిక్ ప్రెసిడెంట్ గోవిందు ఆధ్వర్యంలో భోజనాలతో దింస కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. కోలాపూట్ వాటర్ ఫాల్ సందర్శించి ఆనందంగా వనభోజనాలు నిర్వహించారు. విద్యుత్ శాఖ వనభోజనం పిక్నిక్ లో సందర్శించి భోజనం విషయాలు అదే విధంగా ప్రెసిడెంట్ విద్యుత్ శాఖ సమస్యలు తెలిసిన విషయాలు తెలుసుకొని మాట్లాడిన సమావేశంలో విద్యుత్ శాఖ ఉద్యోగుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని వారి సమస్య పాలుపంచుకొని మనం ముందుకు కొనసాగాలని గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని వారు తెలిపారు. ఎస్ వెంకటరమణ మాట్లాడుతూ ఉద్యోగస్తులు అందరి కలిసికట్టుగా అదేవిధంగా ప్రతి ఒక్క సభ్యులు పేరులు కే మనోహర్ ఎస్ రాజ్ కుమార్. ఎస్ రఘు .దారా. కళ్యాణ్ జగన్ సింహాద్రి .శ్రీను. డి సుబ్బారావు లైటింగ్ ఆయన తన వంతుగా తన వంతుగా సహాయం అందించారు. తదితరులు పాల్గొన్నారు

## నేడు అత్యంత వైభవంగా పునర్వసు హోమం



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 17 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహగిరిపై గల గంగధార సమీపంలో గల ఉప ఆలయం, రామాలయంలో 17 డిసెంబర్ 2024 మంగళవారం శ్రీరాముని జన్మ నక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని, ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాధరావు ఆదేశాల మేరకు ఆలయ అర్చక స్వాములు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో శ్రీరామ షడక్షరి మరియు సంక్షిప్త రామాయణం, పారాయణం అత్యంత వైభవంగా జరిపించారు. ప్రతి నెల శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని, శ్రీ స్వామివారి ఉపాయాలయమైన రామాలయం నందు పునర్వసు హోమం అత్యంత వైభముగా జరిపించారు. హోమం సందర్భంగా శ్రీరాముని సంక్షిప్త రామాయణం, పారాయణం, షడక్షరి పారాయణం స్వామివారి ఆలయ వేద పండితులు మరియు అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులందరూ ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తిని ఒకసారి ఆయన గుణగణాలను బాలరాముని స్మరించుకుంటూ శ్రీ సంక్షిప్త రామాయణం మరియు శ్రీరాముని షడక్షరి పారాయణం కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎన్.ఆనంద్ కుమార్, పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు, ఉద్యోగులు, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఎం.ఏ.ఎస్.అర్.ఎం సంస్థ ఆధ్వర్యంలో ..





- ఫార్మా కంపెనీల ప్రమాదాల తీవ్రతను తగ్గించడం కోసం శిక్షణ కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 17 :** ఫార్మా కంపెనీ మరియు ఇతర రసాయనాల సంబంధిత పరిశ్రమలలో సంభవించే ప్రమాదాల తీవ్రతను తగ్గించడం, నివారించడం మరియు భద్రత కు సంబంధించి జిల్లా పోలీసులకు ఎం.ఏ.ఎస్.అర్.ఎం సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫార్మా కంపెనీ మరియు ఇతర రసాయనాల సంబంధిత పరిశ్రమలలో ఎటువంటి ప్రమాదలు సంభవించిన మొట్టమొదటిగా ప్రజలు పోలీసులనే సంప్రదిస్తారు. ప్రాణాలను రక్షించే ఈ శిక్షణలో ప్రతి ఒక్కరూ పాల్గోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు పోలీసులు సులువుగా నివారించగలుగుతారగాని, పరిశ్రమలలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక శిక్షణ లేకపోతే ఇతరులను రక్షించ లేకపోవడమే కాక, తమ ప్రాణాలకు ముప్పు కలుగుతుందన్నారు. పరవాడ, ఫార్మా కంపెనీ మరియు ఇతర రసాయనాల సంబంధిత పరిశ్రమలలో ప్రమాదల తీవ్రతను తగ్గించడం, నివారించడం మరియు భద్రతకు సంబంధించి జిల్లా పోలీసులకు ఎం.ఏ.ఎస్.అర్.ఎం సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమమును జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఎటువంటి ప్రమాదలు సంభవించిన మొట్టమొదటిగా ప్రజలు పోలీసులనే సంప్రదిస్తారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను రక్షించే ఈ శిక్షణలో జిల్లా పోలీసులు ప్రావీణ్యం సంపాదించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు పోలీసులు సులువుగా నివారించగలుగుతారు గాని, పరిశ్రమలలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక శిక్షణ లేకపోతే ఇతరులను రక్షించ లేకపోవడమే కాక, తమ ప్రాణాలకు ముప్పు కలుగుతుందన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో సుమారు 100 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అనకాపల్లి సబ్ డివిజన్, నర్సీపట్నం సబ్ డివిజన్, పరవాడ సబ్ డివిజన్, డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ నుంచి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఈ ట్రైనింగ్ లో విధిగా అన్ని విషయాలు తెలుసుకుని ఎటువంటి పారిశ్రామిక ప్రమాదాలు సంభవించిన ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. పరిశ్రమలలో గ్యాస్ లీకేజ్, బాయిలర్ పేలుడు వంటి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున వాటికి తగ్గట్టు పరికరాలు అందుబాటులో ఉంచుకొని సిద్ధంగా ఉండాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరిశ్రమల యాజమాన్యం కూడా ప్రమాదం జరిగిన వెంటనే పోలీస్, ఫైర్ మరియు ఇతర డిపార్ట్మెంట్ కి వెంటనే సంబంధిత సమాచారాన్ని వెంటనే తెలియజేయాలన్నారు. పరిశ్రమంలో జరిగే ప్రమాదాలను ముందుగానే గుర్తించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త నివారణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ డి.ఎస్.పి, కె.వి. సత్యనారాయణ , పరవాడ సిఐ ఆర్.మల్లికార్జునరావు ,పరవాడ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి. వి. వి. ఎస్ నారాయణ, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ కె. వీరభద్రరావు, ఎం.ఏ.ఎస్.అర్.ఎం సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీనివాసరావు, ఈసీ మెంబర్ ఎం శ్రీనివాసరావు మరియు ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.





## పలు ప్రాంతాలను 22 %ూ% నుంచి తొలగించాలి

- భీమిలి బిల్డింగ్ సొసైటీ సమస్య పరిష్కరించా లని




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 17 :**విశాఖ కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రిఅనగాని సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగిన రెవిన్యూ సమీక్ష సమావేశంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలు అంశాలపై ప్రస్తావించారు 22 %ూ% నుంచి తొలగించాలని,దక్షిణ నియోజకవర్గంలో గల వెంకటేశ్వరమెట్ట, జగదాంబ,ఆల్లిపురం, పూతి వారిమాన్యం, రంగరీజు వీధి, అస్సాం గార్డెన్స్ , దొండపర్తి వంటి ప్రాంతాలను 22 %ూ% లో చేర్చి నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్న నేపథ్యంలో వెంటనే 22 %ూ% నుంచి తొలగించు టకు తగుచర్యలు తీసుకోవాలని తెలిపారు.

భీమిలి బిల్డింగ్ సొసైటీ సమస్య పరిష్కరించా లని,నేను చిన్నప్పటి నుంచి చూస్తునటువంటి భీమిలి బిల్డింగ్ సొసైటీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు . దాదాపు 2000 కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు గురవుతూ వున్నాయి. ఇది చాలా రోజులుగా తీవ్ర సమ స్యగా వుంది. రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి చెప్పిన విధంగా వారికి చెల్లించాల్సిన అమౌంట్ ను వారికి చెల్లించారని, అదేవిధంగా విఎంఆర్డిఏ వారికి చెల్లించాల్సిన అమౌంట్ వి.ఎమ్.ఆర్డి.ఏ వారికి, జీ.వీ.ఎం.సీ పర్మిషన్ కొరకు చెల్లించా ల్సిన అమౌంట్ జీవీఎంసీ వారికి చెల్లించడం జరిగింది. అయినప్పటికీ జిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా , ఏడి సర్వే రిపోర్ట్ ప్రకారం ఇది ఎర్రమట్టి దిబ్బలకు సంబంధం లేదని రిపోర్టు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ వెబ్ లాండ్ లో నమోదు చేయకపోవడం తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. ఇప్పటికైనా భీమిలి సొసైటీ భూములను వెబ్ లాండ్ లో నమోదు చేసి, వెనక్కు తీసుకున్న భూమిని వారికి ఇచ్చి తగు న్యాయం చేయవలసిందిగా కోరడం జరి గింది. హెచరీస్ ను తరలించాలి విశాఖ నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో తిమ్మాపు రంలో ఉన్నటువంటి హెచ్చరీస్ వలన చుట్టుప క్కల ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవు తున్నారని వెంటనే ఖాళీ చేయించి , వారికి వేరొక చోట స్థలం కేటాయించాలని ఈ సందర్భం గా కోరారు. ఒకప్పుడు చిన్న గ్రామం వుండేదని, ఇప్పుడు మహా నగరం గా మారిందని ఈ నేప థ్యంలో ఆ ప్రాంతంలో హచరీ వలన దుర్వాసన తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని , కనుక హెచరీ లను వేరే ప్రాంతానికి తరలించా లని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ అధికారులు, జోన్ -1 కలెక్టర్లు, జేసీ లు, రెవెన్యూ అధికారు లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 12 :** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న పుదుచ్చేరి శాసనసభ సభ్యులు





**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 17 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం సింహాచలం, మంగళవారం ఆర్.సెల్వం, గౌరవనీయ స్పీకర్, పి.రాజవేలు, డిప్యూటీ కమిటీ చైర్మన్తో సహా పుదుచ్చేరి శాసనసభ సభ్యులతో మరియు అసెంబ్లీ సెక్రటేరియట్ నుండి 20 మంది అధికారులు శ్రీ వరహాలక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు ఆలయ ఏఈఓ ఎన్.ఆనంద్ కుమార్ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు సునీల్ ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి విక్రమ్ పిఆర్ఓ నాయుడు ప్రోటోకాల్ గుమస్తా సూర్యనారాయణ సాదర స్వాగతం పలికారు. స్వామివారి ఆలయ ధ్వజస్తంభం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు రమణ మూర్తి, వేద పండితులు అర్చక స్వాములు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికి, ముందుగా స్వామి వారి కప్పస్తంభం ఆలింగనము కావించి, బేడ మండపం ప్రదక్షిణ చేసి స్వామివారి ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం అమ్మవారి వద్ద పూజలు తదుపరి నాదస్వర వేదమంత్రాలతో వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి, సహాయ కార్యనిర్వాహణాధికారి ఆనంద్ కుమార్ స్వామివారి ప్రసాదాలు, చిత్రపటాన్ని బహుకరించారు.





## శారద నికేతన్ పాఠశాలలో కామ్రేడ్ శారద 21వ వర్ధంతి.



**అరకులోయ పెన్ పవర్ 17:**శారధ నికేతన్ పాఠశాలలొ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మంగళవారం ఘనంగా శారద వర్ధంతి వేడుకల నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అరకు సీఐ, అనంతగిరి జడ్పీటీసీ , అరకు ఎంఈఓ ,కుటుంబ సభ్యులు పాల్గొని శారద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అరకు సీఐ ఎల్. హిమగిరి మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల కోసం తగు జాగ్రత్తలను తీసుకునేలా విద్యార్థులకు తెలిపారు. శారద ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేలా విద్యార్థులందరూ ఎదగాలని సూచనలు ఇచ్చారు. అనంతగిరి జడ్పీటీసీ గంగరాజు మాట్లాడుతూ శారదా తో ఉన్న అనుబంధాన్ని, ప్రజలకై ఆమె చేసిన ఎనలేని సేవలను ప్రతి ఒక్కరు గుర్తించి ఆమె అడుగుజాడలో విద్యార్థులందరూ పాటించి ఆమె ఆశయాలను నెరవేర్చేలా అందరూ ఎదగాలని తెలిపారు. అరకు ఎంఈఓ త్రినాధ రావు మాట్లాడుతూ శారదా నికేతన్ పాఠశాల మూల కారణాలను, కర్తలను గురించి వివరంగా తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా, సెల్ ఫోన్లు ఎక్కువగా వాడకుండా వారి భవిష్యత్తుకై చదువునే ధ్యానించాలి. ఆ విధంగా ఏ విద్యార్థి అయితే చదవగలుగుతారో వారు అనుకున్న గమ్యానికి చేరువవుతారుఅని విద్యార్థులకు సూచనలు ఇవ్వడం అయినది. ఐద్వ అధ్యక్షురాలు జయ ,శారద కీ తనకు ఉన్న అనుబంధాన్నిగురించి చెప్పి ఆమె ఈ భూమ్మీద ఆమె లేరు కానీ ఆమె ఆశయాలలో ఎప్పటికీ బ్రతికే ఉంటారని చెప్పారు. శారద కుటుంబ సభ్యులు విద్యార్థులకు మిఠాయిలు, పండ్లుపంచడం అయినది. పాఠశాలలో చదివే 9వ తరగతి విద్యార్థిని రాజేశ్వరి శారద గొప్పతనాన్ని కవిత రూపంలో వినిపించడమైనదిపాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవులు ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సినిమా కార్మికులు ఆధార్ అప్డేషన్,

- ఈ-శ్రమ్ నమోదు చేయించుకోవాలి
- ప్రముఖ సినీ నిర్మాత డా.కంచర్ల అచ్యుతరావు పిలుపు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్నం, డిసెంబర్ 17. :**
ఆంధ్రప్రదేశ్ సినీ పరిశ్రమలోని కళాకారులు, ఉద్యోగులు, కార్మికులు ఆధార్ అప్డేడేషన్ తప్పని సరిగా చేయించుకోవాలని ఏపీ ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత, ప్రముఖ సంఘసేవకులు, సినీ నిర్మాత డా. కంచర్ల అచ్యుతరావు కోరారు. ఈ మేరకు విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుదూ, భారత విశిష్ట ప్రాధికార సంస్థ (ఉడాయ్) మరో 6 నెలలు అంటే 2025 జూన్ 14 వరకూ గడువు పెంచు తూ నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ నేపథ్యం లో సినీ కార్మికులు వారి ఆధార్ ను అప్డేట్ చేసుకోవడంతోపాటు, ఈ-శ్రమ్ కార్డులు కూడా పొందాలన్నారు. తద్వారా కేంద్ర, రాష్ట్రప్రభు త్వాలు కల్పించే ప్రయోజనాలు పొందడానికి ఆస్కారం వుంటుందన్నారు. తెలంగాణలో ఉండిపోయిన ఆంధ్రా కళాకారులు, కార్మికులు, ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వం కల్పించిన ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆధార్ లో వివరాలు నవీకరణ చేసుకోవాల న్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ అడ్రస్, వివరాలు నమోదుకి అధికారికంగా అవకాశం కలుగు తుందన్నారు. ఇపుడు పాఠశాలలో అడ్మిషన్ మొదలు బ్యాంకు ఖాతా ఓపెన్ చేయడం వర కూ ప్రతి అంశంలోనూ ఆధార్ కార్డు తప్పనిసర అయిందని... ఒకసారి ఆధార్ నమోదు చేసుకు న్న వారు ప్రతి పదేండ్లకోసారి అప్డేట్ చేసుకో వాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) సూచించిందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ఆధార్ వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగిసిపోగా.అన్ని వర్గాల నుంచి వస్తున్న అభ్యర్ధనల ఈ నేపథ్యంలో భారత విశిష్ట ప్రాధికార సంస్థ (ఉడాయ్) మరో ఆరు నెలలు అంటే 2025 జూన్ 14 వరకూ గడువు పెంచుతూ నిర్ణయం తీసుకున్నదని తెలియజేశారు.పేరు, పుట్టిన తేదీ, అడ్రస్ వంటి అంశాల్లో మార్పులు చేసుకోవచ్చునన్నారు. వెంటనే ఆధార్ వివరాలను పెద్ద ఎత్తున సినీ కార్మికులు నవీకరణ చేయించుకోవాలన్నారు. ఇప్పటికే అన్నిజిల్లాలకు ఈ సమాచారాన్ని పంపించామని చెప్పారు. ఆన్లైన్లో ఉచితంగా ఆధార్ అప్డేట్ చేసుకోవాలంటే ముందు యూఐడీఏఐ వెబ్సైట్లో లాగిన్ కావాలని... అటుపై మీ రిజిస్టర్డ్ మొబైల్ ఫోన్ నంబర్కు వచ్చే ఓటీపీతో లాగిన్ కాగానే, అప్పటికే ఉన్న మీ వివరాలు స్క్రీన్ మీద కనిపిస్తాయన్నారు. అందులో ఉన్న వివరాలు సరిగ్గా ఉన్నాయా.. లేదా.. చెక్ చేసుకొని... వాటిని సవరించాల్సి వస్తే సవరించాలిని పేర్కొన్నారు. వాటిని ధృవీకరించుకుని నెక్స్ట్ ఆప్షన్ క్లిక్ చేయాలని... తర్వాత కనిపించే డ్రాప్ డౌన్ లిస్ట్ సాయంతో డాక్యుమెంట్లు ఎంచుకోవాలన్నారు. ఆయా డాక్యుమెంట్ల స్కాన్డ్ పత్రాలు అప్ లోడ్ చేసి సబ్మిట్ పై క్లిక్ చేస్తే.14 అంకెల అప్ డేట్ రిక్వెస్ట్ నంబర్ రావడంతో అప్ డేట్ స్టేటస్ ఎక్కడి వరకూ వచ్చిందో చెక్ చేసుకోవచ్చునని డా.కం చర్ల అచ్యుతరావు వివరించారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, బాధ్యతగల మీడియా ఉచిత ఆధార్ అప్డేట్ పై సమాచారాన్ని సామా జిక మాధ్యమాల్లో షేర్ చేస్తూ అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరచాలని కోరారు.

ఈ అవకాశాన్ని సినిమా కార్మికులంతా తప్పసరిగా సద్వినియోగం చేసుకోవాలని డా.కంచర్ల సూచించారు.

## గంజాయి తో పట్టుబడ్డ ఇద్దరు నిందుతులు అరెస్టు

- విజయనగరం 1వ పట్టణ సి.ఐ ఎస్.శ్రీనివాస్



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 17 :** విజయనగరం 1వ పట్టణ పోలీసులకు మంగళ వారం కొంతమంది వ్యక్తులు గంజాయి అక్రమం గా కలిగినట్లుగా వచ్చిన సమాచారంతో 1వ పట్టణ ఎస్.ఐ వి.ఎల్ ప్రసన్న కుమార్ మరియు సిబ్బం ది విజయనగరం పట్టణంలో ని గూడ్స్ షెడ్ వద్ద ఇద్దరు అనుమానిత వ్యక్తులను పట్టు కుని తనిఖీ చేయగా వారి వద్ద సుమారు రెండు కేజీల గంజాయి ప్యాకెట్లు దొరికినవి. సదరు వ్యక్తుల ను విచారించగా వారు విజయనగరం పట్టణాని కి చెందిన (1) సప్ప పవన్ కళ్యాణ్ వయస్సు 24 సం॥లు, ఉడాకాలనీ, మరియు (2) యలగ డ మురళీ, వయస్సు 31 సం॥లు, వి.టి. అగ్రహా రం అని తెలిపారు. ఈ ఇరువురు పాత నేరస్తు ల వద్ద గంజాయి కొనుక్కొని చిన్న చిన్న ప్యాకెట్లు గా చేసి, పట్టణంలో పలు ప్రాం తాల్లో అమ్ముతుంటామని తెలిపారు. ఇదే విధంగా మంగళవారం ఉదయం విజయనగరం గూడ్స్ షెడ్ వద్ద గంజాయి అమ్ముతుండగా పక్కా సమాచారంతో పట్టు కుని, కస్టడీలోకి తీసుకుని వారిని ఇద్దరు వి.ఆర్.ఓలు ఆధ్వర్యంలో తనిఖీ చేసి,వారి వద్ద నుండి రెండు కేజీల గంజాయిని సీజ్ చేసి, కేసు నమో దు చేసి, దర్యాప్తు చేపట్టి, ముద్దాయిలను అరె స్టు చేసి రిమాండు నిమిత్తం కోర్టుకు తరలించ డం అయ్యిందని విజయనగరం 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

## చింతపల్లి మండలంలో భూ హక్కుదారులు రెవెన్యూ సదస్సు:-తహసిల్దార్ రవికుమార్,




**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 17 :-**ఎర్ర బొమ్మల,కొత్తపాలెం పంచాయతీ లో భూ హక్కుదారులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ యజమానులు ఆ భూములపై హక్కులు సంపాదించుకోవాలనీ స్థానిక తహసిల్దార్ బి.రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ వీఆర్వో టి సోమలింగం ఆధ్వర్యంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పంచాయతీలో భూముల రీ సర్వే, మ్యుటేషన్, భూముల సరిహద్దులు తదితర వాటిపై వచ్చిన వినతులను స్వీకరించారు. అదేవిధంగా కొత్తపాలెం పంచాయతీ సచివాలయం 2 లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ గిడ్డి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భూ సమస్యలపై వచ్చిన వినతులను సేకరించారు. ఈ విధంగా ఎర్రబొమ్మల పంచాయతీలో మ్యుటేషన్ లకు సంబంధించి 36 వినతులు వచ్చాయని, కొత్తపాలెం పంచాయతీలు మ్యుటే షన్ లకు సంబంధించి 66 వినతుల వచ్చాయని తహసిల్దార్ రవికుమార్ డిప్యూటీ తహసీల్దార్ రాజకుమార్ తెలిపారు. కార్యక్రమాలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సంజయ్ గాంధీ నగర్ లో షర్మిల జన్మదిన వేడుకలు




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం డిసెంబర్ 17. :** పీ.సీ.సీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు దేవర వెంకటేష్ ఆధ్వర్యంలో సంజయ్ గాంధీ నగర్ లో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి పాల్గొని కేక్ కట్ చేసి షర్మిలకు శుభాకాంక్షలు తెలిపారు. జోడు గుల్ల పాలెం వై.ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నొల్లు నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో కేక్ కట్ చేసారు స్థానికులు పెద్ద ఎత్తున వేడుకలో పాల్గొన్నారు.ప్రియాంక దండి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో జమిలి బిల్లు ప్రవేశ పెడుతోందని దాని మీద ప్రజలకు చాలా సందేహాలు ఉన్నాయని, 1951 నుండి 1967 వరకు జమిలి ఎన్నికలు జరిగా యాని అంతగా లాభించలేదని అందుకే ఆ తరువాత రాష్ట్రాల వారిగా ఎన్నికలు నిర్వహిం చారని ఆమె అన్నారు, జమిలి వల్ల రాష్ట్రాల హక్కులు, సమస్యలు, స్థానిక సంస్థల అజెండా పక్కత్రూవ పడతాయాని ఎన్నికలు జాతీయత అంశాల మీద జరుగుతాయని ప్రజా స్వామ్యా నికి నష్టం చేకూరె ప్రమాదం ఉందని, అందుకే జమిలి ఎన్నికలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ప్రియాంక తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు జగన్ మురారి, మెహర్ కుమార్, గుర్రం కనకరాజు, మహిళా నాయకురాలు కాండవ గాయత్రి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సంకల్పం గీతంతో ప్రజల్లో చైతన్యం





- మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కోసం “సంకల్పం” గీతం
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్‌లి
- సంకల్పం గీతంతో ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తామన్న జిల్లా ఎస్పీ
- గీత రచన, స్వరకల్పన, గానాన్ని అందించిన కాకర్ల గాంధీ మాష్టారును ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ డిసెంబర్ 17 :**మాదక ద్రవ్యాల నియంత్రణకు విజయనగరం జిల్లా పోలీసుశాఖ 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టి, ప్రజలను మాదక ద్రవ్యాలకు దూరం చేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడు తూ చైతన్యపరుస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకుగాను ప్రత్యేకంగా రూపొందించిన 'సంకల్పం' గీతాన్ని, పోస్టర్లును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ డిసెంబరు 17న జిల్లా పోలీసుశాఖలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ, వ్యసనపరులుగా మారుతున్న యువతను మత్తు, మాదక ద్రవ్యాలకు దూరం చేయడానికి జిల్లా పోలీసుశాఖ తమవంతు కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టి, తరుచూ సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది తమ పరిధిలోని కళాశాలలను సందర్శించి, యువతను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు స్నేహాల ప్రభావం, ఒత్తిడితో డ్రగ్స్ వినియోగానికి అలవాటు పడవద్దని, 'బీ స్మార్ట్ – డోన్ట్ స్టార్ట్' అన్న నినాదంతో యువతను ఒక్కసారి కూడా డ్రగ్స్ వినియోగించకుండా ఉండడమే శ్రేయస్కరమని కోరుతున్నామని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సంకల్పం కార్యక్రమా న్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకుగాను విజయనగరం పట్టణానికి చెందిన కాకర్ల గాంధీ మాష్టరు గారు రచన, స్వర కల్పన, గానం చేసి, సంగీతాన్ని అందించి, ప్రత్యేకంగా రూపొందిం చిన గీతాన్ని ఆవిష్కరించామన్నారు. ఈ గీతా న్ని ఇకపై సంకల్పం ప్రచార కార్యక్రమంలోను, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలోను, సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ ను వినియోగిం చనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.అనంత రం, సంకల్పం గీతాన్ని రచన,స్వరకల్పన, గానం చేసి, సంగీతాన్ని అందించిన కాకర్ల గాంధీని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినం దించి, సాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపి కను, సర్టిఫికేటును అందజేసారు. అదే విధంగా నెల్లిమర్ల మిమ్స్ కళాశాలలో 'సంకల్పం' కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సమర్ధవంతంగా పని చేసిన నెల్లిమర్ల ఎస్.ఐ బి. గణేష్ ను కూడా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజే సారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్బీ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్, కాకర్ల గాంధీ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి





- విడివికె ఉత్పత్తులకు బ్రాండింగ్ చేయండి
- గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్. భార్గవి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం డిసెంబ రు 17 :** గిరిజన మహిళలు పారిశ్రామిక వేత్తలు ఎదగా లనీ గిరిజన సంక్షేమ శాఖ సంచాలకలు ఎస్. భార్గవి అన్నారు. విడివికె సభ్యులకు ఉపాధి పెరిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పారు. బుధవారం రుషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణా సంస్థ కార్యాలయం సమావేశ మందిరంలో పాడేరు, పార్వతీపురం, సీతంపేట, చితూరు, కె. ఆరపురం ఐటిడిఏల ప్రాజెక్టు అధి కారులు, వెలుగు అధికారులు, జిసిసి అధికారు లతో సమావేశం నిర్వహించారు. వన్ ధన్ వికా స,కేంద్రాల నిర్వహణ, వన్ ధన్ వికాస కేంద్రాల సభ్యులకు అందించిన శిక్షణలు, ఉత్పత్తులు, భవన నిర్మాణాలు, మౌలిక యంత్ర పరికరాల కొనుగోలుపై సమీక్షించారు. వివిద విడివికెలు చేస్తున్న ఉత్పత్తులను, మార్కెటింగ్ సదుపా యాలను ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విడివికెలను బలోపేతం చేయాలని ఆదేశిం చారు. సేకరించిన అటవీ ఉత్పత్తులకు అదనపు విలువలు జోడించి మంచి బ్రాండింగ్ చేయాలని సూచించారు. అడ్డాకులతో తయారు చేసిన ప్లేట్లును పరిశీలించి నిర్ణయించిన ధరలను అడిగి తెలుసుకున్నారు. విస్తారకులతో తయా రు చేసిన వస్తువులను సింహచలం, టిటిడి దేవస్థానాలకు సరఫరా చేయడానికి అవసరమై న చర్యలు చేపట్టాలని సూచించారు. విడివికెల నిర్వహణకు అవసరమైన యంత్ర పరికరాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పా రు.పి.యం జన్ మన్ మంజూరు చేసిన పథ కాలను త్వరతగతిన పూర్తి చేయాలని చెప్పా రు.పాడేరు ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ మాట్లా డుతూ పాడేరు ఐటిడి ఏ పరిదిలో 106 విడివి కెలు ఉన్నాయని చెప్పారు. రూ.3.1కోట్ల నిధు లను విడివికెలకు విడుదల చేసి విడివికెలకు యంత్ర పరికరాలు సమకూర్చి సభ్యులకు అవ సరమైన శిక్షణను అందించామన్నారు. రూ.1 కోటి 50 లక్షలకు యూటిలైజేషన్ సర్టిఫికేట్లను సమర్పించామన్నారు. రూ.1.51 కోట్ల నిధులు విడివికెల ఖాతాలలో ఉన్నాయని చెప్పారు. 36 విడివికెలు ఉత్పత్తులు ప్రారంభించడం జరిగిందని తెలియ జేసారు.

ఈ సమావేశంలో జి.సి.సి. ఎం.డి. కల్పనా కుమారి, రంపచోడవర పి. ఓ కట్టా సింహచలం, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

### రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, డిసెంబర్ 17 :** రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికై ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రక్షాళన చేస్తామని, రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. విశాఖపట్టణం కలెక్టరేట్ విసి హాలులో మంగళవారం రాత్రి జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీ సర్వే పై గ్రామ సభలు, రెవె న్యూ సదస్సు లు నిర్వహిస్తున్నామన్నారు.

రీ సర్వే పై 6,680 గ్రామాలలో గ్రామ సభలు పెట్టామని ఇప్పటి వరకు రెండు లక్షలు పైగా వినతులు వచ్చాయని,రీ సర్వే ప్రతిష్టాత్మకంగా చేయాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందన్నారు. రీ సర్వే సమస్యలు ప్రత్యేక ప్రణాళిక ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. 20వ తేదీన కృష్ణాజిల్లాలో నిర్వహించే జోనల్ రెవెన్యూ సదస్సు లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని చెప్పారు.రెవెన్యూ సదస్సులో పంచ గ్రామాలు, 22ఏ సమస్యలు పై సుదీర్ఘంగా చర్చ జరిగిందని, ఫ్రీ హోల్డ్ పై విచారణ జరిపి అధికారులు తప్పు ఉంటే వారిపై చర్యలు తీసుకుంటా మని మంత్రి అన్నారు. 150 గజాలు లోపు ఉన్న వాటిని క్రమబద్ధీకర చేయాలని అర్జీలు వచ్చా యని,ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి క్రమబద్దీకరణ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.విశాఖ లో 22ఏ లో ఇల్లు ఎక్కువగా ఉన్నాయని వినతులు వచ్చా యని, ప్రత్యేకంగా వీటిపై దృష్టి పెట్టి పరిష్కరనికి కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం లో అద్భుతమైన రిసర్వే చేస్తామని,త్వరలో పంచగ్రామల సమస్యను పరిష్కరం చేస్తామ న్నారు. తప్పు చేస్తే ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి తెలిపారు.

ఈ పత్రికా ప్రతినిధుల సమావేశంలో హెూం మం త్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ పాల్గొన్నారు.



## పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్

**ములగాడ, పెన్ పవర్ డిసెంబర్ 17 :** పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ వస్తువులు పాలిదన్ కవర్లు విక్రయాలు మాను కోవాలని జీవీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటే శ్వర్లు హాకర్స్ సంక్షేమ సంఘం నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, పప్పు అప్పారావు కోరారు. మంగళవారం కొత్త గాజువాక మార్కెట్ నందు ప్లాస్టిక్ వస్తువులు పాలిదన్ కవర్లు నిషేధించాలని కోరుతూ ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 2025 నుంచి పూర్తిగా ప్లాస్టిక్ ను నిషేధించాలని సంక ల్పంతో జీవీఎంసీ ప్రచారాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. వ్యాపారస్తులు తోపుడు బండ్లు వారు పాలిదన్ కవర్లు, ప్లాస్టిక్ ను వినియోగించురాదని ఒక్క ఒకరు నార్సంచులే వినియోగించాలని వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఏకో వైజాగ్ జీవీఎంసీ అభివృద్ధికి దోహదపడాలని పర్యావరణాని కాపాడుకోవా లని అన్నారు.

ఈ కార్యక్రమంలో హాకర్స్ సంక్షేమ అధ్యక్షులు ముత్తప్పారావు, కెంగువ అచ్యుతరావు, ప్రసాద్, కృష్ణ, సభ్యులు జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నా రు.

## స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల పై అవగాహన ఉండాలి. -ఎంపిడివో రాజు.




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 17:**ప్రతి ఒక్కరు స్థిరమైన అభివృద్ధి, లక్ష్యాల స్థానికీకరణపై అవగాహన తప్పకుండా కలిగి ఉండాలని ఎంపిడివో, ఇంచార్జ్ డిఎల్పిఓ ఎ.రాజు అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్(ఎల్ఎస్డిజి) మీద ఆయన ఆధ్వర్యంలో మండల స్త్రీ శక్తి కార్యాలయంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, ఎంఈఓలు బి.అప్పాజీ, సుబ్బరాజులతో కలసి సర్పంచులకు, ఎంపీటీసీలకు, కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు మంగళవారం మొదటి రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పనిచేస్తూ మీ యొక్క కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తించుకోవాలన్నారు. అలాగే ఎంపీడీవో రాజు మాట్లాడుతూ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందులో భాగంగా వివిధ పరిశ్రమలు, హౌస్ హెూల్డ్స్, భూముల సర్వే, యానిమల్ హస్బండ్రీ వంటి ప్రతి విషయాన్ని అనునిత్యం అప్డేట్ చేయాలన్నారు. అలాగే గ్రామాల వారిగా జరగాల్సిన వివిధ సర్వేల వెనుకబాటుతనం పైనా ఆరా తీశారు. దీనికి సంబంధించిన శిక్షణలో భాగంగా నియమాలు, నిబంధనలు, చట్టాల రూపకల్పన, నిర్వహణ తదితర అంశాలపై స్క్రీన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. అలాగే మీ గ్రామ పరిధిలోని పరిశ్రమల స్థితిగతులను సమగ్ర సర్వే చేస్తూ ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ పరిశ్రమల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ద్వారా ఉపాధి కల్పన, పరిశ్రమలు అభివృద్ధి చెందితే పంచాయతీలకు ఆదాయ వనరుగా కూడా సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ధనరాజు, ఏపీవో అరుణకుమారి, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ కె.సతీష్ మోహన్, టైపిస్టు మీరా సాహెబ్, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సచివాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్ర ఇందిరమ్మ వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు



**అమలాపురం టౌన్, పెన్ పవర్ డిసెంబర్ 17:** అమలాపురం వంటెద్దు వారి వీధిలో సర్దార్ భగత్ సింగ్ పురపాలక సంఘం పాఠశాలలో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంధ్రా ఇందిరమ్మ వైయస్ షర్మిల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం నియోజకవర్గం కన్వీనర్ అయితాబత్తుల సుభాషిణి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ రాకతో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం వచ్చిందని షర్మిలమ్మ నాయకత్వంలో 2029 కి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని కూటమి ప్రభుత్వం లోపాలను ఎత్తిచూపి రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా పోషిస్తున్నారని అన్నారు. పాఠశాల పిల్లలకు బిస్కెట్లు, పళ్ళు, పెన్నులు, స్వీట్లు, నాయకులు పంచి పెట్టినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పిసిసి అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణ రావు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాసరావు, జిల్లా సెక్రెటరీ నిమ్మకాయల ప్రసాద్, స్టేట్ ఎస్సీ సెల్ నాయకులు దేవరపల్లి రాజేంద్ర బాబు, అమలాపురం రూరల్ మండలం అధ్యక్షులు రాయుడు ఏలేశ్వరపు రాధాకృష్ణ, అడపా మాచరయ్య, నిమ్మకాయల వెంకటరమణ, పట్టణ సెక్రటరీ ముల్లేటి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, కుంచే ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 17 :** జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది. ఈ డొక్కా సీతమ్మ %శ్రీ%క్యాంటీన్ ద్వారా సుమారు 500 మంది భోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, ఉలిసి అయిరాజు, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు, కాయల మణికంత, పాలెం బాబీ, గంధం శ్రీనివాస్, కనకరాజు, స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొత్తూరు సత్తెమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట...



**అనపర్తి,పెన్ పవర్,డిసెం బర్ 17 :**మండల కేంద్రమైన అనపర్తి శివారు కొత్తూరు గ్రామంలో జీర్ణవస్తలో ఉన్న సత్తెమ్మ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేశారు. ఆలయంలో అమ్మవారి నూతన విగ్రహాన్ని ముక్కామల పీఠాధిపతి పరమ పూజ శ్రీధర్ స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వాహకులు కర్రి వెంకటకృష్ణారెడ్డి విలేకరులకు తెలిపారు. సుమారు నాలుగు రోజులు పాటు జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా 18వ తేదీ బుధవారం యాగశాల ప్రదేశం గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రోక్షణలు, అఖండ జ్యోతి ప్రజ్వలన, దీక్షాధారణ ధ్వజారోహణం, బలిహరణం వంటి కార్యక్రమాలు నాలుగు రోజులు పాటు జరుగుతాయి అన్నారు. 19వ తేదీన జలాధివాసం వాస్తు బలి బింబసిద్ధి వంటి కార్యక్రమాలు 20వ తేదీన అమ్మవారి ప్రతిష్ట నిమిత్తం పుష్పాదివాసం ఫలాదివాసం మూలమంత్ర హెూమములతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందన్నారు. 21వ తేదీన శనివారం మహా ప్రసాద వితరణ చేస్తున్నట్లు రెడ్డి తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని సందర్శించి ప్రతిష్ట లో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ పూజారి సుబ్రహ్మణ్య శర్మ పేర్కొన్నారు.

# అభివృద్ధికి నిధులు సాధనకై హస్తినకు వెళ్లిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి...





**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 17.**నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం ద్వారా నిధులను సాధించడం కోసం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఢిల్లీకి వెళ్లారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం బయలుదేరి వెళ్లిన ఆయన ప్రధానంగా కెనాల్ రోడ్ ను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేయాలనే దిశగా ఆయన పావులు కదుపుతున్న విషయం ప్రజలకు విధితమే. ప్రజలకు దీర్ఘకాలిక ఇబ్బందిగా ఉన్న రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంతో రామకృష్ణారెడ్డి ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఈ ఢిల్లీకి వెళ్లారు. అందులో భాగంగా రామకృష్ణారెడ్డి మంగళవారం రాజమహేంద్రవరం ఎంపీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నివాసం వద్ద కలిసి అనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏఏ శాఖల మంత్రులను కలసి చర్చించాలి అనే దానిపై పురందేశ్వరితో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు సందర్భంగా బెల్గామ్ ఎంపీ,కర్ణాటక మాజీ సీఎం జగదీష్ శత్తార్ ని రామకృష్ణారెడ్డి కలిశారు. ఆయన వెంటబిజెపి నాయకులు బిక్కిన విశ్వేశ్వరావులు ఉన్నారు.

# వృధాగా పోతున్న నీటిని ఆదా చేస్తున్న రైతులు.



- డ్రైన్ కు అడ్డుకట్టు వేసిన రైతులు.

**ఆలమూరు,పెన్ పవర్, డిసెంబర్ 17:**పంట భూముల నుంచి డ్రైన్ ద్వారా వృధా గా పోతున్న నీటిని తిరిగి పంట కాలువలోనికి మళ్లించి ఆలమూరు మండలం గుమ్మిలేరు రైతులు నీటిని ఆదా చేసి ఆదర్శం గా నిలుస్తున్నారు. గుమ్మిలేరు గ్రామ పరిధిలోని నర్సిపూడి మీడియం డ్రైన్ ద్వారా నీరు వృధాగా పోకుండా డ్రైన్ కు అడ్డుకట్టు వేసి ఆ నీటిని చొప్పెల్ల నుంచి వల్లూరు వరకు వెళ్లే పంటకాలలోనికి మళ్ళించి దాదాపు ఆరు వందల ఎకరాలకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు. చొప్పెల్ల కాలువకు దిగువన ఉండటంతో కాలువ చివరి భూములకు దాళ్వా వరి సాగులో నీటిఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇబ్బందులను అధిగమించేందుకు రైతులు స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకుని బరకాలు, ఇసుక బస్తాలు తో డ్రైన్ కు అడ్డుకట్ట వేసి ఈ నీటిని పంటకాలలోకి మళ్లించడం ద్వారా గుమ్మిలేరు, మండపేట,వల్లూరు గ్రామాలకు పరిధిలోని సుమారు 600 ఎకరాలకు సాగునీరు సక్రమంగా చేస్తుందని రైతులు వివరించారు. డ్రైన్ అడ్డుకట్ట పనులను నాయకులు రైతు ప్రతినిధులు అముజూరి శ్రీనివాస్, యార్లగడ్డ రమేష్ చౌదరి తదితరులు పర్యవేక్షించారు.

## రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ

3 బంగారు పతకాలు సాధించిన కరప సబ్ యూనిట్ మలేరియా అధికారి నాగబాబు



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 17:** కృష్ణాజిల్లా గుడివాడలో జరిగిన 44వ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2024 పోటీలలో కరప సబ్ యూనిట్ మలేరియా అధికారి యాతం నాగబాబు ప్రతిభతో మూడు బంగారు పతకాలు సాధించాడు. గుడివాడలోని ఎన్టీఆర్ స్పోర్ట్స్ స్టేడియం క్రీడామైదానంలో ఈనెల 14, 15 తేదీలలో పరుగు పందాలు జరిగాయి. కరప పీహెచ్సీలో మంగళవారం ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. 200,400, 800 మీటర్ల పరుగు పందాలలో పాల్గొని మూడింటిలో కూడా ప్రథమస్థానంలో నిలిచి మూడు బంగారు పతకాలు సాధించానన్నారు. 2025 సంవత్సరం ఫిబ్రవరినెల 6 నుంచి 8వ తేదీవరకు రాజస్థాన్ రాష్ట్రంలోని ఆళ్వార్లో జరిగే 44వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్టు నాగబాబు తెలిపారు. కాకినాడజిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మలేరియా విభాగంలో సబా యూనిట్ అధికారిగా, కరప సబా యూనిట్ మలేరియా అధికారిగా కూడా పనిచేస్తున్న నాగబాబు 2013 సంవత్సరం నుంచి ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ, జిల్లా స్థాయిలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ పరుగుపందాలలో ఓపెన్ మీట్ నందు, 100, 200,400,800, 1500 మీటర్ల రిలే పరుగు పందెంలలో పాల్గొని ఇప్పటివరకు 60 పతకాలు సాధించానన్నారు. ఇందులో 15 బంగారు, 19 వెండి, 26 కాంస్య పతకాలు ఉన్నాయని అథ్లెటిక్ నాగబాబు తెలిపారు. ఈఏడాది మూడు బంగారు పతకాలు సాధించిన నాగబాబును మంగళవారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కరపమండల వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాసనాయక్. జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, కరపసర్పంచ్ సాదే ఆశాజ్యోతి తదితరులు అభినందించారు.

# ఏఎంసీ చైర్మన్ పీఠం ఎవరికి దక్కేనో?

**జనసేన నాయకులలో చర్చ**



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 17:** కరప వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్ పదవి జనసేనకు కేటాయించడంతో పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నలుగురు నేతలు చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు శతవిధాల ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరప ఏఎంసీ చైర్మన్ పీఠం జనసేనకు కేటాయించడంతో కరప మండలానికి చెందిన పలువురు నాయకులు ఈ పదవిని దక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తూ, సంబంధిత నాయకులు ఆశీస్సుల కోసం ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏఎంసీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఎన్నికల సమయం నుంచే పలువురు నాయకులు కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్, ప్రస్తుత ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)నీ అడిగి హామీ పొందినట్లు తెలుస్తుంది. అయితే మండల కేంద్రం కరప గ్రామానికి చెందిన ముద్రగడ రమేష్ పదవిని సాధించే దశకు చేరుకున్నట్లుగా, అతను వ్యవహరిస్తున్న తీరు కనిపిస్తుండగా, పలువురు ఈ నాయకుడిని గురించి చర్చించుకోవడం వినిపిస్తుంది. ఇతను రాజకీయ చరిత్రను అలాగే ఇప్పటివరకు వ్యవహరించిన విధి విధానాలను ఎక్కువ మంది చర్చించుకుంటున్నారు. రమేష్ కు పదవి వచ్చే పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో దాని గురించి కూడా ఎక్కువమంది రసవత్తరంగా చర్చించుకుంటున్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేయడం. సభ్యత్వాలు నమోదులో తనదైన ప్రతిభను కనబరచడం. నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు చేదోడువాదోడుగా ఉంటూ అందరినీ కలుపుకొని పోయే మనస్తత్వం కలిగిన ముద్రగడ రమేష్ కే కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ ఏఎంసీ చైర్మన్ పదవి ఇచ్చేందుకు సానుకూలంగా ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. అలాగే కూటమికి చెందిన టీడీపీ, బీజేపీ నాయకులతో పాటు మండల ప్రజలు రమేష్ కు మద్దతు పలకడం గమనార్హం. ఇదిలా ఉంటే పలువురు జనసేన పార్టీ నాయకులు కూడా తమకు ఏఎంసీ చైర్మన్ పదవి కావాలని పట్టు పడుతున్నట్లుగా మరో సమాచారం తెలుస్తుంది. చాప కింద నీరులాగా వీరు గట్టి ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరు సంబంధిత నాయకుల వద్ద వారి వంతుగా అభిప్రాయాలను తెలుపినట్లుగా తెలుస్తుంది. పదవిని సాధించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లుగా వారు పలువురితో చెప్పుకున్నట్లుగా కూడా వినిపిస్తుంది. ఈనెలలోనే త్వరలో కరపలోనే దాదాపుగా ఎవరికి చైర్మన్ ఎవరికి వైస్ చైర్మన్ అనే విషయం బహిర్గతం అయ్యే అవకాశాలు ఉండవచ్చునని కూడా కొందరు అనుకోవడం వినిపిస్తుంది. కానీ పదవిని ఆశించే వారిలోనూ, అలాగే సమాచారం కోసం ఎదురుచూస్తున్న వారిలోనూ ఉత్కంఠత నెలకొన్నట్లుగా పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఈ ఉత్కంఠతకు తెరపడి అసలు విషయం బహిర్గతమయ్యే రోజు వరకు అందరూ ఎదురు చూడాల్సిందే కదా..! ఏది ఏమైనా త్వరలోనే కరప ఏఎంసి చైర్మన్ నియామకం జరగనుంది.


## సింగిల్ ప్రీమియం బడ్జెట్ 75.4 9శాతం పూర్తి

- ఏలేశ్వరం ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ సుబ్బారెడ్డి



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 17 :** ఏలేశ్వరం శాటిలైట్ ఎల్ఐసి బ్రాంచి సింగల్ ప్రీమియం లక్ష్యంలో 75.49శాతం సాధించడం జరిగిందిని బ్రాంచి మేనేజర్ ఎం.వి.సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం గంగవరం విచ్చేసిన ఆయన స్థానిక ఎస్ఐసీ పాలసీదారుల సేవాకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. ఏలేశ్వరం ఎస్ఓ లక్ష్య సాధనలో ముందంజలో ఉందన్నారు. 2024-25 బడ్జెట్లో సింగిల్ ప్రీమియం సాధనలో రూ.380లక్షలుకు గాను రూ.286లక్షలు సేకరించడం జరిగిందన్నారు. పాలసీల బడ్జెట్లో 4200కాగా ఇప్పటి వరకు 2108 పూర్తి చేసి 51శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. నాన్ సింగల్ ప్రీమియం సాధనలో 48,16శాతం సాధించామన్నారు. బడ్జెట్ రూ.370 లక్షలు కాగా రూ.178 లక్షలు సాధించామన్నారు. ఈ నెలఖారు నాటికి ఏలేశ్వరం బ్రాంచి బడ్జెట్ను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఏలేశ్వరం శాటిలైట్ బ్రాంచి పరిధిలో వై.రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి, గంగవరం మండలాలకు చెందిన పాలసీదారులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఏజెంట్లు జేకే పట్నాయక్ పాల్గొన్నారు.

## నారాయణ యాగం నిర్వహించిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 17:** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నదీ తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద ధనుర్మాసం పురస్కరించుకుని మంగళవారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు నారాయణ యాగం నిర్వహించారు. శివ కేశవుల కటాక్షంతో ఈ ప్రాంతమంతా పాడిపంటలతో ధన ధాన్యాలతో రాబోయే సంక్రాంతి కనుల పండుగలా నిర్వహించుకోవాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని నారాయణ యాగం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే నెహ్రూ దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగంపేట నియోజకవర్గం లో గల ప్రముఖులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సంక్రాంతి తర్వాత నాగబాబు ప్రమాణం

**విజయవాడ, డిసెంబర్ 17, పెన్ పవర్:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ సీఎం చంద్రబాబుతో సమావేశమయ్యారు. సచివాలయంలో దాదాపుగా అరగంట పాటు సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా రాజకీయ అంశాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. ఇటీవల రాజ్యసభ సభ్యులను ఖరారును చేసినప్పుడు జనసేన ప్రధాన కార్యదర్శి నాగేంద్ర బాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. నాగబాబు ప్రమాణ స్వీకార తేదీని ఖరారు చేసేందుకు పవన్ కల్యాణ్ చర్చించినట్లుగా తెలుస్తోంది. మంచి రోజలు చూసుకుని ఎప్పుడు ప్రమాణ స్వీకారానికి ఓకే అన్నా అప్పుడు గవర్నర్ కు సమాచారం పంపుతానని చంద్రబాబు సూచించినట్లుగా తెలుస్తోంది. సంక్రాంతి తర్వాత ప్రమాణ స్వీకారం చేసేందుకు నాగబాబు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే విషయం సీ?ఎం,డిప్యూటీ సీఎం మధ్య చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. అప్పుడే ఖరారు చేద్దామని చంద్రబాబు చెప్పినట్లుగా తెలుస్తోంది. నాగబాబుకు రాజ్యసభ సీటు వస్తుందని అనుకున్నారు. రాజీనామాల వల్ల ఖాళీ అయిన మూడు సీట్లలో ఒకటి జనసేనకు వస్తుందనుకున్నారు. కానీ రాజీనామా చేసిన ఆర్ .కృష్ణయ్య బీజేపీలో చేరడంతో ఆయనకే సీటివ్వాల్సి వచ్చింది.తాజా రాజకీయ అంశాలపైనా, కూటమి పార్టీల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న నేతల అంశంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లుగా తెలుస్తోంది. వివాదాస్పద నాయకులను చేర్చుకుంటే అన్ని పార్టీల క్యాడర్ నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం కనిపిస్తున్నందున ఇప్పుడల్లా చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడమే మంచిదని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. వారు వైసీపీకి రాజీనామా చేసి కొంత కాలం సైలెంట్ గా ఉన్న తర్వాత పార్టీలో చేరే అంశంపై చర్చించవచ్చని అనుకుంటున్నారు. నాగబాబుకు కేబినెట్ లో చోటు ఖాయమమయింది. మంచి ముహూర్తం చూసుకుని రాజ్ భవన్ లో నాగబాబు చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. అయితే అందుకు ముహూర్తం మాత్రం ఇంకా నిర్ణయం



కాలేదు. మరో ఐదు నెలల్లో ఎమ్మెల్సీ పోస్టులు ఖాళీ అవుతున్నాయి. అందులో ఒకటి నాగబాబుకు ఫిక్స్ అయింది. అయితే ఎమ్మెల్సీ అయిన తర్వాత నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటారా? లేక ముందుగానే మంత్రిని చేసి తర్వాత ఎమ్మెల్సీని చేయాలా? అన్న విషయంపై ఆలోచించుకుని చెప్పాలని చంద్రబాబు పవన్ కల్యాణ్ కే వదిలేశారన్నది పార్టీ వర్గాల టాక్ కానీ దీనిపై కొంత ఆలోచన బయలుదేరిందంటున్నారు. ముందుగా మంత్రి పదవి చేపట్టి ఎమ్మెల్సీని చేస్తే కొంత వ్యతిరేకత వస్తుందా? రాదా? అన్న దానిపై పవన్ కల్యాణ్ పార్టీలోని కొందరు ముఖ్యులతో చర్చించినట్లు తెలిసింది. ఈలోపు టీడీపీపై గతంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియాలో విపరీతంగా కొందరు ట్రోల్ చేస్తున్నారు. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటే తప్పుడు సంకేతాలు పంపినవారమవుతామని టీడీపీ నేతలు అభిప్రాయపడినట్లు కూడా వార్తలు వచ్చాయి. కానీ టీడీపీ నేతలు,కార్యకర్తలు అసంతృప్తి వెళ్లగక్కినంత మాత్రాన చంద్రబాబు తన నిర్ణయాన్నివెనక్కు తీసుకోరు. యనమల వంటి వారు కూడా అసంతృప్తిని బహిరంగంగా లేఖ ద్వారా వెల్లడించింది ఇందుకేనా? అన్నఅనుమానాలు కూడా కలుగుతున్నాయిఅదే సమయంలో ఇంకా భర్తీ చేయాల్సిన నామినేటెడ్ పోస్టుల వ్యవహారంలోనూ ఇద్దరు నేతలు చర్చించినట్లుగా చెబుతున్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీతో పాటు బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన వారు కూడా కలసి పోటీ చేశారు. మంచి ఫలితాలు సాధించారు. వైసీపీ ఎన్నికల బహిష్కరణ చేయడంతో అన్నీ దాదాపుగా ఏకగ్రీవమయ్యాయి. త్వరలో జరగనున్ నసహకార సంఘాల ఎన్నికలు, అలాగే ఆ తర్వాత జరగనున్న పంచాయతీలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇలాగే సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు సాధించాలని అనుకున్నట్లుగా తెలుస్తోంది.

# టీడీపీకి దగ్గరవుతున్న జోగి...

**విజయవాడ, డిసెంబర్ 17, పెన్ పవర్:** ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడులో చాలా ఆసక్తికర సంఘటన జరిగింది. వైసిపి కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ కూటమి నేతలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి పార్థసారథితో కలిసి ఊరు మొత్తం ర్యాలీగా తిరిగారు. గౌత లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా టిడిపి నేతలతోపాటు వైసిపి నేత హాజరు కావడంపై ఒక్కసారిగా రాజకీయాల్లో చర్చ మొదలైంది.ఇప్పటికే పలువురు వైసిపి నేతలు 2024 ఎన్నికల ఫలితం తర్వాత జగన్‌కు బై బై చెప్పి కూటమి వైపు అడుగులు వేశారు. వారిలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య లాంటి వారు ఉన్నారు. ప్రస్తుతానికి ఏ పార్టీలోనూ చేరకపోయినా వైసీపీ నుంచి బయటకు వచ్చేసిన వాళ్ళలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, ఆళ్ళ నాని,గ్రంధి శ్రీనివాస్,రాపాక వర ప్రసాద్,వాసిరెడ్డి పద్మ లాంటి ప్రముఖులు ఉన్నారు. ఇక పార్థసారథి, లావు శ్రీకృష్ణదేవరాయలు, వసంత కృష్ణ ప్రసాద్ లాంటి వారు ఎన్నికలకు ముందే జగన్‌కు టాటా చెప్పేసి కూటమి వైపు వచ్చేశారు. ఇప్పుడు జోగి రమేష్ కూటమినేతలతో కలిసి కనపడేసరికి ఏపీ పాలిటిక్స్‌లో కొత్త డిస్కషన్ మొదలైంది. సీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ కు అత్యంత విధేయుల్లో ఒకరిగా జోగి రమేష్ మెలిగారు. దానికి తగ్గట్టే ఆయనను మంత్రిని చేసిన జగన్ అప్పటి మైలాపురం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జోగి రమేష్ మధ్య నెలకొన్న వివాదాల్లో ఇద్దరూ తన పార్టీ వారే అయినా జోగి రమేష్ వైపే నిలబడ్డారు. నూజివీడు నియోజకవర్గంలో గౌడ సామాజికవర్గం చాలా బలంగా ఉంటుంది. దాదాపు 30 వేల ఓట్లు ఉంటాయి. ఈ సామాజికవర్గం వారు అటు వైసీపీలో ఇటు టీడీపీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అయితే.. సంఘం ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో టీడీపీకి సపోర్ట్ చేసేవారు టీడీపీ నేతలను ఆహ్వానించారు. వైసీపీకి సపోర్ట్ చేసేవారు.. జోగి రమేష్‌ను ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి వారు ఆహ్వానించినట్టు టీడీపీ, వైసీపీ నేతలు హాజరయ్యారు. దీనిపై వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. కానీ.. టీడీపీ మాత్రం సీరియస్ అయ్యింది. ఒకవేళ ఆ కార్యక్రమానికి వెళ్లాల్సి వస్తే.. జోగి రమేష్ వెళ్లిపోయిన తర్వాతనో.. రాకముందో వెళ్లొచ్చు కదా అనే వాదనను స్థానిక టీడీపీ నాయకులు తెరపైకి తెస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల పార్టీకి నష్టం వస్తుందని.. బలమైన కేడర్ పార్టీకి దూరం అవుతుందని అభిప్రాయపడుతున్నారు.వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారడం వెనక ఇది కూడా ఒక కారణం అని ఆయనే చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేశారన్న ఆరోపణ కూడా జోగి రమేష్ ఎదుర్కొంటున్నారు. దీనిపై నమోదైన కేసులో ఇప్పటికే పోలీసులు జోగి రమేష్‌ను విచారించారు. వీటన్నిటి నేపథ్యంలో గత కొంతకాలంగా జోగి రమేష్ రాజకీయంగా తన స్పీడ్ తగ్గించారు. అయితే ఎప్పుడూ జగన్ మోహన్ రెడ్డికి



వ్యతిరేకంగా మాత్రం మాట్లాడలేదు.

**లోకేష్ ఆగ్రహం...**

మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీషలపై టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. వారు నూజివీడులో నిర్వహించిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం ఆవిష్కరణ ర్యాలీలో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. ఆయన పాల్గొనడంపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరిగింది. ఆయన కొంత కాలంగా వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. పలు కేసుల్లో ఆయన ఇరుక్కున్నారు. అయితే ఇప్పుడు టీడీపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అందుకే టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంటున్నారు. ఇలా జోగి రమేష్ టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొనడంపై ఆ పార్టీ క్యాడర్ సీరియస్ గా స్పందించింది. దీనికి కారణం జోగి రమేష్ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడుఇంటిపై దాడికి వెళ్లారు. అలాగే టీడీపీ నేతలపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారు. జోగి రమేష్ తీరు అత్యంత ఘోరంగా ఉండటంతో అప్పట్లో టీడీపీ నేతలు మండిపడేవారు. తాము అధికారంలోకి వస్తే జైలుకు పంపుతామని హెచ్చరికలు జారీ చేసేవారు. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీలో చేర్చుకుంటున్నారని ఇంకెందుకు.. కొడాలి నాని, వల్లభనేని వంశీలను కూడా చేర్చుకోవాలని సెటైర్లు వేస్తున్నారు. టీడీపీ కార్యకర్తల ఆగ్రహం నారా లోకేష్ దృష్టికి వెళ్లింది. దీంతో అసలేం జరిగిందో ఆయన ఆరా తీశారు. నూజివీడులో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇది టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి అనూహ్యంగా జోగి రమేష్ హాజరయ్యారు. ఆయనను ఎవరు పిలిచారన్నది బయటకు రాలేదు. నూజివీడు నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పార్థసారధి ఉండటం, వైసీపీలో ఉన్నప్పుడు ఉన్న పరిచయాల కారణంగా ఆహ్వానించి ఉంటారని భావిస్తున్నారు. సామాజికవర్గ పరంగా ఆలోచించి పిలిచి ఉంటారని ఈ ఇష్యూ ఇంత వరకూ వస్తుందని అనుకోలేదని ఆయన వర్గీయులు అంటున్నారు. మరో వైపు జోగి రమేష్ పై కూడా వైఎస్ఆర్‌సీపీలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆయనను జగన్ మైలవరం ఇంచార్జ్ గా నియమించి చాలా కాలం అయింది. అయితే ఆయన ఇంత వరకూ నియోజకవర్గంలో ఒక్క కార్యక్రమం కూడా నిర్వహించలేదు. పార్టీ పరమైన కార్యక్రమాలు కూడా నిర్వహించడంలేదని అంటున్నారు. ఇప్పుడు టీడీపీ నేతలతో కలిసి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు.

# ఇసుక అక్రమార్కులకు చెక్...

**శ్రీకాకుళం, డిసెంబర్ 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబ ాబు పిలుపుతో శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం కదలింది. ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝులిపిస్తోంది. ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్న ఇసుక మాఫియాకి అడ్డుకట్టు వేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇసుక లోడ్ చేసుకుని ఒక చోట డంప్ చేస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఎచ్చెర్ల మండలంలోని తమ్మినాయుడుపేట వద్ద చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా దుమారం రేపింది. ఎచ్చెర్ల మండలంలోని తమ్మినాయుడుపేట వద్ద ఉండే నాగావళి నది పరివాహక ప్రాంతంలో ఇసుకను అడ్డగోలుగా తవ్వేసుకుంటున్నారు. అక్కడి రేవులో ట్రాక్టర్‌లలో ఇసుకను లోడ్ చేసి వాటిని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలలో డంప్ చేస్తున్నారు. ఒక చోట ఇసుకను డంప్ చేసిన తర్వాత దానిని అక్రమంగా లారీల్లో లోడ్ చేసి ఇసుకాసురులు సొమ్ములు చేసుకుంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే ఈ తంతు తమ్మినాయుడుపేట కేంద్రంగా కొనసాగుతుంది. స్థానికంగా ఉండే రెవెన్యూ, పోలీసు అధికారులు తమ్మినాయుడుపైట వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇసుక మాఫియా మరింతగా రెచ్చిపోతుంది. అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో స్థానికంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుని చర్యలు తీసుకోవాలని పలువురు సిఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సీఎంవో ఆదేశాలతో ఎచ్చెర్ల మండలానికి సంబందించిన రెవెన్యూ, పోలీసు అధికారులు కదిలారు. సిబ్బందితో కలసి తమ్మినాయుడుపేట వద్దకు చేరుకని ట్రాక్టర్లను అడ్డుకున్నారు. అక్కడ ఉండే ఓ చోట ఇసుకను అక్రమంగా నిల్వ చేసినట్లుగా గుర్తించారు. ఇసుకలోడుతో ఉన్న 14 ట్రాక్టర్లను రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది కలసి అడ్డుకున్నారు. ఈ ట్రాక్టర్లను అడ్డుకోవడంతో ఇసుక రవాణాదారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేసుకోవచ్చని వారు అధికారులతో వాగ్వాదానికి దిగి హడావుడి చేశారు. జాతీయ రహదారిపై వరుసగా ట్రాక్టర్లు, పెద్ద ఎత్తున ఇసుక రవాణాదారులు మోహరించిన దృశ్యాలు అక్కడ కనిపించాయి. ట్రాక్టర్లను అడ్డుకున్న అధికారులు ఇసుక అక్రమ రవాణా వెనుక ఎవరున్నారన్న దానిపై ఆరా తీసే పనిలో పడ్డారు. ట్రాక్టర్లను సీజ్ చేశారు. ట్రాక్టర్ల డ్రైవర్లు అక్కడ నుంచి వాటిని తీసుకువెళ్ళిపోవాలని ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని వాటిని అక్కడే నిలిపివేసారు. నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవెన్యూ, పోలీసు అధికారులు వివరించారు. తమ్మినాయుడుపేట నుంచి ఇసుక నిత్యం అక్రమ రవాణా కొనసాగుతుంది. స్థానిక నేతలు తెర వెనుక ఉండి ఈ దందాను కొనసాగిస్తున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాక్టర్లతో ఇష్టారాజ్యంగా ఇసుకను నదీ పరివాహక ప్రాంతంలో లోడ్ చేసి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలాల్లో ఇసుకను డంప్ చేస్తున్నారు. ఇసుకను పెద్ద ఎత్తున నిల్వ చేసిన తర్వాత దానిని లారీలలోకి ఎక్కించి విశాఖపట్నం తరలిస్తూ అక్రమార్కులు సొమ్ములు చేసుకుంటున్నారు. ఇసుకాసురులు లక్షలకు లక్షలు వెనుకేసుకుంటు న్నారు. అనధికారికంగా ఇసుకను తరలిస్తూ దందాను బహిరంగం గానే కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో వారు ఇష్టారాజ్యంగా దోచేస్తున్నారు. స్థానిక నేతలు అండదండలు ఇసుకాసురులకి ఉండడంతో సామాన్యులు ఫిర్యాదు చేసేందుకు భయపడుతున్నారు. అసలు తమ్మినాయుడుపేట వద్ద అధికారిక ఇసుక ర్యాంపు లేదు. అధికారిక ర్యాంపులలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వగా ఇక్కడ అధికారిక ర్యాంపు లేకపోయినప్పటికీ ట్రాక్టర్లలోకి ఇష్టానుసారంగా ఇసుకను లోడ్ చేసి అక్రమంగా తరలించుకుంటు న్నారు. యథేచ్ఛగా ఈ ఇసుక దందా తమ్మినాయుడుపేట వద్ద కొనసాగుతుంది.

## జామ్ జెమియా కేసులో కమలం నేత

**విశాఖపట్టణం, డిసెంబర్ 17, పెన్ పవర్:** విశాఖలో వెలుగు చూసిన హనీ ట్రాఫ్ కేసు రాజకీయ రంగు పులుముకుంటోంది. కిలాడీ లేడీ జాయ్ జెమియాతో బీజేపీ యువ నేత చేసిన ఓ ఫోన్ సంభాషణ ప్రస్తుతం లీక్ అయింది. సోషల్ మీడియాలో ఈ వ్యవహారానికి చెందిన ఆడియోలు, ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.జాయ్ జెమిమా.. హనిట్రాప్ చేయడంలో ఎక్స్‌పర్ట్. ఇప్పుడిమే కేసులో తవ్విన కొద్ది కొత్త కోణాలు.. కొత్త ట్విస్ట్‌లు. లెటెస్ట్‌గా ఓ ఈ కేసులో బీజేపీ యువనేత పేరు ఇప్పుడు బయటికి వచ్చింది. ధనవంతులు, అధికారులు, ఎన్నారైలకు అందమైన ఫోటోలను పంపి వారిని ట్రాప్ చేసి డబ్బులు వసూలు చేయగా.. తాజాగా కొందరు రాజకీయ నేతలు ఆమెకు సహకరించినట్టు తెలుస్తోంది. కావాలంటే ఈ ఆడియో వినండి.జాయ్ జెమిమాతో అవినాష్ మాట్లాడుతున్న ఆడియో విన్నారుగా. అయితే ఇది నిజంగా అవినాష్ మాట్లాడాడా? లేదా? అనేది ఇంకా తెలియలేదు. కానీ ఇప్పుడీ ఆడియో వైరల్‌గా మారింది. ఏం కాదు.. ఏం జరిగినా చూసుకుందాం.. వాళ్లు కేసులు పెడితే.. మనమూ పెడదాం.. వాళ్లు సీపీని కలిస్తే.. మనమూ కలుద్దాం.. వాళ్లు కోర్టుకు వెళితే.. మనమూ వెళదాం.. ఇలా ఫుల్ సపోర్ట్ ఇస్తున్నారు ఆ యువనేత. ఇదే కాదు.. జాయ్ జేమియాకు సంబంధించిన మరో ఆడియో కూడా వైరల్‌గా మారింది.ఈ ఆడియోలో ఆమె ఒకరి కోసం బేరం మాట్లాడుతుంది. అమ్మాయిలు సెట్ చేస్తే మీకేంత? మాకేంత? అంటోంది. రెండుగంటలకు ఎంత? ఎప్పుడు పంపాలి? అంటూ చెబుతోంది.జాయ్ జెమిమా కేసులో ఇలా రోజుకో ట్విస్ట్ తెరపైకి వస్తోంది. దీన్ని బట్టి చూస్తే ఈమె వెనక పెద్ద నెట్ వర్క్ ఉన్నట్టు కనిపిస్తోంది. బడాబాబులకు తన ఫోటోలో, వీడియోలతో ఎర వేయడం.. వారిని ముగ్గులోకి దించి నిండా ముంచడం.. ప్రైవేట్‌గా ఉన్నప్పుడు వీడియోలు తీసి బెదిరించడం.. బ్లాక్ మెయిల్ చేయడం.. ఇవన్నీ కామన్ అని తెలుస్తోంది.

## అత్యుత్సాహం కొంపముంచుతోంది...

**కడప, డిసెంబర్ 17 పెన్ పవర్:** జగన్ ఎందుకు టెన్షన్ పడుతున్నారు? నెగిటివ్ క్యాంపెయిన్‌కు కూటమి సర్కార్ ఫుల్‌స్టాప్ పెట్టిందా? దీంతో ఏం చెయ్యాలో జగన్ తికమకపడు తున్నారా? నేరుగా వైఎస్ఆర్ ఫోటో పెట్టి కొత్త ప్రచారం మొదలుపెట్టిందా? టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ పెట్టిన పథకాలను వైఎస్ఆర్ పెట్టినట్టుగా ప్రచారం చేస్తోందా? అవుననే అంటున్నారు అభిమానులు.వైసీపీ అధినేత జగన్ బ్రహ్మాస్త్రం సోషల్ మీడియా. ప్రత్యర్థులపై దారుణంగా కామెంట్స్ పెట్టి ప్రభుత్వంపై విమర్శించేవారు. 2014-19 మధ్యకాలంలో అదే జరిగింది. ఇప్పుడు అదే స్ట్రాటజీని మొదలు పెట్టారు. దీన్ని ముందుగా పసిగట్టిన కూటమి సర్కార్, ఆదిలో చెక్ పెట్టేసింది. దీంతో వైసీపీ సోషల్ మైకులు మూగబోయాయి.వైసీపీ హార్డ్ కోర్ అభిమానులు అక్కడక్కడా కొందరు రీసౌండ్ చేస్తున్నారు. గడిచిన ఆరునెలలుగా తాము ఇస్తున్న సందేశం ప్రజలకు సరిగా రీచ్ కాలేదని తెగ బాధపడు తున్నారట నేతలు. ఈ విషయాన్ని కొందరు నేతలు అధినేత దృష్టికి తెచ్చారట. ఇప్పుడున్న పరిస్థితుల్లో కీలక నేతలు మీడియా ముందుకొచ్చి మాట్లాడడం తప్పితే మరొక మార్గం లేదని అన్నారట అధినేత.ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల.. వైఎస్ఆర్ ఫోటో పెట్టుకుని ప్రజల్లోకి వెళు న్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటలో వైఎస్ఆర్‌ను ప్రస్తావిస్తున్నారు. దీన్ని పసిగట్టిన వైసీపీ, సోషల్ మీడియా ద్వారా ఇటు టీడీపీ, అటు కాంగ్రెస్‌కు సమాధానం ఇవ్వాలని ప్లాన్ చేసింది.. ఆ విధంగా ముందుకెళ్తోంది.రీసెంట్‌గా సోషల్ మీడియా ఓ పోస్టు పెట్టింది వైసీపీ. రూ. 2లకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల కడుపు నింపిన నాయకుడు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అంటూ కొత్త ప్రచారం మొదలుపెట్టేసింది. ఆ పోస్టును చూసి చాలామంది నవ్వుకుంటున్నారు.చనిపోయిన తండ్రిని నవ్వులు పాలయ్యేలా వైసీపీ ప్రచారం మొదలుపెట్టిందని కొందరు మాట్లాడుకోవడం మొదలైంది. రెండు రూపాయలు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టింది టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ అని, ఈ విషయం ఎవర్ని అడిగినా చెబుతాడు. ఇప్పటికీ ఆ స్కీమ్ కొనసాగుతోంది కూడా.నాటి నుండి నేటి వరకు నాలుగు దశాబ్దాలు గడిచినా అది కంటిన్యూ అవుతోంది. ఎన్టీఆర్ పెట్టిన రేషన్ స్కీమ్‌ను వైఎస్ఆర్ పెట్టినట్టుగా ప్రచారం చేసుకుంటోంది. తన రాజకీయాల కోసం తండ్రిని జగన్ బాగానే వాడుకుంటున్నారనే ప్రచారం లేకపోలేదు. కాకపోతే కరోనా సమయంలో పేదలకు ఉచితంగా బియ్యం ఇవ్వాలని నిర్ణయించింది కేంద్రం.వైసీపీ చేసిన పోస్టుకు కామెంట్లు తెగ పడిపోతున్నాయి. చనిపోయిన తండ్రిని ఎందుకు తెరపైకి తెచ్చావంటూ ప్రశ్నించేవాళ్లు లేకపోలేదు. 2019 ఎన్నికల్లో తండ్రి, తల్లి, చెల్లిని ఉపయోగించుకుని, ఆ తర్వాత వారిని దూరంగా పెట్టావంటూ మండిపడుతున్నారు. మళ్లీ తండ్రి భజన మొదలైందని అంటున్నారు. మరి వైసీపీ పథకాలేమయ్యాంటూ ప్రశ్నించడం కొందరి వంతైంది. మొత్తానికి జగన్ ఏ అంశం ఎత్తుకున్నా బూమరాంగ్ అవుతోందన్నమాట.

## టాప్ 3 లోకి పుష్ప




**హైదరాబాద్, డిసెంబర్ 17, పెన్ పవర్:** బాక్సాఫీస్ వద్ద 'పుష్ప 2' అస్సలు ఆగడం లేదు. మొదటి ఆరు రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ సినిమా ఇప్పుడు తర్వాతి ఐదు రోజుల్లోనే రూ.1400 కోట్ల మార్కును కూడా దాటేసింది. 11 రోజుల్లోనే రూ.1400 కోట్ల మార్కును దాటింది. వసూళ్లలో ఆల్ టైమ్ టాప్ ఇండియన్ సినిమాగా నిలవడం కోసం రేసును ప్రారంభించింది. రూ.2000 వేల కోట్లు పైగా వసూలు చేసిన 'దంగల్' టాప్ ప్లేస్‌లో ఉంది. రూ.1800 కోట్లకు పైగా వసూలు చేసిన 'బాహుబలి 2' రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఇప్పుడు 'పుష్ప 2' కూడా 11 రోజుల్లో రూ.1400 కోట్లకు పైగా వసూలు చేసి టాప్-3కి చేరుకుంది.ముఖ్యంగా 'పుష్ప 2' హిందీ వసూళ్ల జాతర ఇప్పట్లో ఆగేలా లేదు. 11వ రోజు కూడా ఈ సినిమా హిందీ వెర్షన్ రూ.54 కోట్ల నెట్‌ను వసూలు చేసింది. ఇది ఒక హిస్టారికల్ రికార్డు. మొత్తంగా 11 రోజుల్లో రూ.561 కోట్ల నెట్ వసూళ్లను 'పుష్ప 2' హిందీ వెర్షన్ సాధించింది. ఇక్కడ కూడా అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ సినిమాల్లో మూడో స్థానాన్ని 'పుష్ప 2' సాధించింది. మొదటి మూడు స్థానాల్లో రూ.627 కోట్లు వసూలు చేసిన 'స్త్రీ 2', రూ.585 కోట్లు వసూలు చేసిన 'జవాన్' ఉన్నాయి. ఇంకో మూడు నాలుగు రోజుల్లో ఈ రికార్డును కూడా 'పుష్ప 2' దాటేసే అవకాశం ఉంది.సినిమా రన్ పీక్‌లో ఉండగానే 'పీలింగ్స్' వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాకు సంబంధించిన వీడియో సాంగ్‌ను టీ-సిరీస్ విడుదల చేసింది. ఇప్పటికే ఈ పాటకు సంబంధించిన ఎడిట్స్ కూడా ట్విట్టర్‌లో ప్రారంభం అయిపోయాయి. సినిమాలో ఈ సాంగ్ పెద్ద హిట్ అయింది. ఇప్పుడు వ్యూస్ పరంగా కూడా సెన్సేషన్ సృష్టించే అవకాశం ఉంది'పుష్ప 2' లాంటి పెద్ద హిట్ కొట్టిన తర్వాత ఎవరికైనా నెక్స్ట్ ఏంటి? అనే ప్రశ్న తలెత్తడం సహజం. అల్లు అర్జున్ ఇప్పుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయడానికి సిద్ధం అవుతున్నారు. త్రివిక్రమ్ ఇప్పటివరకు టచ్ చేయని జోనర్‌లో సినిమా చేస్తున్నట్లు నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇప్పటికే ప్రకటించారు. 'పుష్ప 2' సినిమా లాంటి పెద్ద సక్సెస్ తర్వాత అల్లు అర్జున్ నటిస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# భారత్‌కు తప్పిన ఫాలో-ఆన్ గండం.. గబ్బా టెస్ట్‌లో ముగిసిన నాలుగవ రోజు ఆట

- నాలుగవ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోర్ 252/9
- ఇంకో 193 పరుగులు వెనుకబడిన టీమిండియా
- రాణించిన కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా
- మరోసారి దారుణంగా విఫలమైన కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా జరుగుతున్న మూడవ టెస్ట్ మ్యాచ్‌లో నాలుగవ రోజు ఆట పూర్తయింది. ఓవర్ నైట్ స్కోరు 51/4తో బ్యాటింగ్ ఆరంభించిన భారత్... ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసింది. వర్షం పలుమార్లు అంతరాయం కలిగించిన నాలుగవ రోజున భారత్ 201 పరుగులు మాత్రమే జోడించింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా ఇంకో 193 పరుగులు వెనుకబడి ఉంది. కేఎల్ రాహుల్ 84, రవీంద్ర జడేజా 77 పరుగులతో రాణించడంతో భారత్ ఫాలో-ఆన్ గండాన్ని తప్పించుకుంది.

ఆట ముగిసే సమయానికి జస్ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్ క్రీజులో ఉన్నారు. చివరి వికెట్‌కు వీరిద్దరూ 39 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆకాశ్ దీప్ 27, బుమ్రా 10 పరుగులతో ఆసీస్ బౌలర్లకు చివరిలో చిరాకు తెప్పించారు.

ముఖ్యంగా ఆకాశ్ దీప్ 31 బంతులు ఎదుర్కొని 2 ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా కూడా ఒక భారీ సిక్సర్ బాదడం విశేషం.

ఇక భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ 4, కేఎల్ రాహుల్ 84, శుభ్‌మాన్ గిల్ 1, విరాట్ కోహ్లీ 3, రిషబ్ పంత్ 9, రోహిత్ శర్మ 10, రవీంద్ర జడేజా 77, నితీశ్ కుమార్ రెడ్డి 16, మహ్మద్ సిరాజ్ 1, జస్ప్రీత్ బుమ్రా 10 (బ్యాటింగ్) ఆకాశ్ దీప్ 27(బ్యాటింగ్) పరుగులు సాధించారు. ఆసీస్ బౌలర్లలో ప్యాట్ కమ్మిన్స్ 4, మిచెల్ స్టార్క్ 3, జాస్ హేజెల్‌వుడ్, నాథన్ లియోన్ చెరో వికెట్ తీశారు.

# ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. గాయం కారణంగా బీజీటీ సిరీస్‌కు స్టార్ పేసర్ దూరమయ్యే అవకాశం!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో గాయపడ్డారు. కుడి కాలు పిక్కలు పట్టేయడంతో అతడు మ్యాచ్ మధ్యలోనే మైదానం వీడారు. ఈ గాయం కారణంగా భారత్‌తో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో మిగిలిన రెండు మ్యాచ్‌లకు అతను దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ఒకవేళ హేజిల్‌వుడ్ దూరమైతే ఆసీస్ బౌలింగ్ ఎటాక్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. బ్రిస్బేన్ టెస్టు మ్యాచ్‌లో హేజిల్‌వుడ్ కుడి కాలు పిక్కలు పట్టేయడంతో తీవ్ర ఒత్తిడికి గురయ్యాడని క్రికెట్ ఆస్ట్రేలియా తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. "అతను మిగిలిన టెస్ట్ సిరీస్‌కు దూరమయ్యే అవకాశం ఉంది" అని తెలిపింది. మంగళవారం కెప్టెన్ పాట్ కమ్మిన్స్, స్టీవ్ స్మిత్, టీమ్ ఫిజియో నిక్ జోన్స్‌తో చర్చించిన తర్వాత హేజిల్‌వుడ్ మైదానం నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఈరోజు కేవలం ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. హేజిల్‌వుడ్ గాయం తీవ్రతను తెలుసుకోవడానికి స్కానింగ్ కోసం తీసుకెళ్లినట్లు సీఏ తెలిపింది.

కాగా, సోమవారం నాడు ఓ అద్భుతమైన బంతితో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని హేజిల్‌వుడ్ పెవిలియన్‌కు పంపిన విషయం తెలిసిందే. ఇక అడిలైడ్‌లో జరిగిన పింక్ బాల్ టెస్ట్‌కు కూడా గాయం కారణంగానే ఈ స్టార్ పేసర్ దూరమయ్యాడు. ఇప్పుడు మూడో టెస్టుకు పేసర్ స్కాట్ బోలాండ్ స్థానంలో తిరిగి జట్టులోకి వచ్చాడు.




# అనామక బౌలర్ అరుదైన రికార్డు.. టీ20ల్లో డబుల్ హ్యాట్రిక్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచానికి క్రికెట్ పరిచయమైన తొలినాళ్లలో ఎక్కువగా బౌలింగ్ ఫ్రెండ్లీ వికెట్లు కనిపించేవి. అందునా, బ్యాటర్ల వద్ద సరైన మెళుకువలు, ప్రణాళికలు అంటూ లేకపోవడటంతో టప టపా వికెట్లు నేలరావేవి. హ్యాట్రిక్‌ల మీద హ్యాట్రిక్‌లు నమోదయ్యేవి.

కానీ, ఇప్పుడంతా బ్యాటర్లదే ఆధిపత్యం. భారీ స్కోర్లు నమోదు కావడానికి ఫ్లాట్ పిచ్‌లు తయారు చేస్తుండటంతో హ్యాట్రిక్ సంగతి దేవుడెరుగు వికెట్లు తీయడమే గగనంగా మారింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అడపాదడపా అటువంటి సన్నివేశాలు కనిపిస్తున్నాయి. అలాంటిది ఓ అనామక ఏకంగా డబుల్ హ్యాట్రిక్ తీసి వారెవ్వా అనిపించాడు.అర్జెంటీనా బౌలర్ హెర్నర్ ఫెన్నెల్ డబుల్ హ్యాట్రిక్

సాధించాడు. ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ సబ్ రీజనల్ అమెరికా క్వాలిఫయర్ టోర్నీలో భాగంగా కేమన్ ఐలాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫెన్నెల్ 4 బంతుల్లో 4 వికెట్లు పడగొట్టాడు. తద్వారా 36 ఏళ్ల టీ20ల్లో డబుల్ హ్యాట్రిక్ సాధించిన ఆరో బౌలర్‌గా నిలిచాడు. అంతేకాదు, టీ20 క్రికెట్‌లో బహుళ హ్యాట్రిక్‌లు సాధించిన ఆరో బౌలర్.. ఫెన్నెల్. ఇతను గతంలో 2021 ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ అమెరికాస్ రీజియన్ క్వాలిఫైయర్ టోర్నీలో పనామాపై హ్యాట్రిక్ సాధించాడు.ఫెన్నెల్ కంటే ముందు టీ20ల్లో డబుల్ హ్యాట్రిక్‌లు సాధించిన బౌలర్లు ఐదుగురు ఉన్నారు. ఆఫ్ఘనిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్, శ్రీలంక లెజెండ్ లసిత్ మలింగ , ఐర్లాండ్‌కు చెందిన కర్టిస్ క్యాంఫర్ , వెస్టిండీస్ ఆల్ రౌండర్ జాసన్ హోల్డర్., లెసోతోకు చెందిన వసీమ్ యాకూబ్ ఈ ఘనత సాధించారు.

ఈ మ్యాచ్‌లో చేదు విషయం ఏమిటంటే.. ఫెన్నెల్ డబుల్ హ్యాట్రిక్ సాధించినప్పటికీ, అర్జెంటీనా 22 పరుగుల తేడాతో కేమన్ ఐలాండ్స్‌తో చేతిలో ఓడిపోయింది. కేమన్ ఐలాండ్స్ నిర్దేశించిన 116 పరుగుల ఛేదనలో అర్జెంటీనా 94 పరుగులకే ఆలౌటైంది.

# సూపర్‌హీరో చిత్రంలో 'సాహో' బ్యూటీ

దిశా పటానీ యొక్క తాజా లుక్: చీరలో స్టైలింగ్‌లో మాస్టర్ క్లాస్



**హైదరాబాద్ పెన్ పవర్:** సాహో చిత్రంలో ప్రభాస్ సరసన నటించింది శ్రద్ధా కపూర్. ఆ సినిమాలో శ్రద్ధా అందచందాలు, నటనకు అభిమానులు ముగ్ధులయ్యారు. నిజానికి ఆషిఖి 2, ఏక్ విలన్ లాంటి చిత్రాలతో శ్రద్ధా ఇటు దక్షిణాదిలోను అభిమానులను సంపాదించుకుంది. ఈ బ్యూటీ ఇటీవలే స్త్రీ 2 లో నటించింది. ఈ సినిమా 2024లో బిగ్గెస్ట్ హిట్ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ ఏడాదిలో తూ జీ తూ మే మక్కర్, స్త్రీ 2 లాంటి హిట్ చిత్రాలతో అభిమానుల ముందుకు వచ్చిన ఈ బ్యూటీ తదుపరి చిత్రాన్ని ఇంకా ప్రకటించలేదు.ప్రస్తుతం శ్రద్ధా ప్రకటన ఏమిటన్నది సస్పెన్స్ గా మారింది. నిజానికి సినిమాలకు సంతకం చేసే విషయంలో శ్రద్ధా కపూర్ చాలా సెలెక్టివ్‌గా ఉంది. 2020 చిత్రం స్ట్రీట్ డ్యాన్సర్ 3%ø% తర్వాత %-%స్త్రీ 2%-%లో మాత్రమే కనిపించింది. ఆ తర్వాత మరో సినిమాని ప్రకటించలేదు. శ్రద్ధా కపూర్ ఓ సినిమాలో భాగమై నెలలు గడుస్తోంది. ఆమె సైన్ చేయబోయే తదుపరి ప్రాజెక్ట్ ఏది అనేది అంతు చిక్కక అభిమానులు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు.

ఇంతలోనే రెడ్డిటర్లు తమకు తోచిన ఊహాగానాలను ప్రచారం చేస్తున్నారు. శ్రద్ధా గతంలో మాట్లాడిన ఒక వీడియోని వారు షేర్ చేసారు. %--%కాబట్టి నా తదుపరి చిత్రం ఏమిటో ఇప్పుడే అధికారికంగా ప్రకటించలేను. జనవరిలో ప్రకటిస్తాను%--% అని శ్రద్ధా అంటోంది వీడియోలో. ఇది విన్న తర్వాత శ్రద్ధా క్రిష్ 4లో భాగమవుతుందని అనుకుంటున్నట్టు నెటిజనులు ఊహించారు. క్రిష్ 4 గురించి జనవరిలో ప్రకటిస్తామని నిర్మాత రాకేష్ రోషన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. దీంతో శ్రద్ధా ప్రకటన దానికి సమాంతరంగా ఉందని, క్రిష్ 4 గురించే ప్రకటిస్తుందని అంతా భావిస్తున్నారు. ఇంతలోనే ఈ బ్యూటీ దర్శకనిర్మాత సిద్ధార్థ్ ఆనంద్ కార్యాలయంలో కూడా కనిపించింది. సిద్ధార్థ్ ఆనంద్ తదుపరి టైగర్ వర్సెస్ పఠాన్ రూపకల్పనలో బిజీగా ఉన్నారు. ఈ సమయంలో అతడిని కలవడం అంటే కచ్చితంగా యష్ రాజ్ ఫిలింస్ లో శ్రద్ధా పని చేస్తోందని కూడా ఊహాగానాలు సాగుతున్నాయి. అలాగే ఏక్తాకపూర్ నిర్మించే నాగిన్ ఫ్రాంచైజీలో కూడా శ్రద్ధా నటిస్తుందని ఊహాగానాలు సాగుతున్నాయి.

శ్రీముఖి యొక్క ఫూల్‌సైడ్ పోజ్: గ్లామర్ యొక్క స్ప్లాష్





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com